# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 8


శనివారం, జూలై 1, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కిషన్ రెడ్డికి అరుదైన గౌరవం



హైదరాబాద్, జూన్ 30, (వాయిస్ టుడే): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. వచ్చే నెల 10 నుంచి 14 వరకు న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరమ్ (హెచ్ఎల్‌పిఎఫ్)లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, కార్యనిర్వాహక శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ప్రసంగించనున్నారు. గ్లోబల్ టూరిజం డెవలప్‌మెంట్ అండ్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ అనే అంశంపై ఆయన ప్రసంగించనున్నారు. న్యూయార్క్‌లోని యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ (UNWTO) ఆయనకు ఆహ్వానం పంపింది.ఈ ఏడాది జూన్ 21, 22 తేదీల్లో గోవాలో జరిగిన జీ 20 పర్యాటక మంత్రుల సమావేశం అనంతరం ఈ ఆహ్వానం అందడం విశేషం. ఈ సమావేశానికి కిషన్ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడం, దేశాలు, వాటాదారుల మధ్య భాగస్వామ్యం, సహకారాల పెంపుకు జీ 20 టూరిజం వర్కింగ్ గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా 'ఇండియా డిక్లరేషన్, గోవా రోడ్ మ్యాప్' అమలుపై ఐక్యరాజ్యసమితిలో ఆయన మాట్లాడనున్నారు.




## నేడే గ్రూప్-4 పరీక్ష

### హాజరుకానున్న 9.51 లక్షల మంది

హైదరాబాద్, జూన్ 30: గ్రూప్-4 పోస్టుల నియామక పరీక్షను శనివారం నిర్వహిస్తున్నారు. పేపర్-1ను ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, పేపర్-2ను మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. వాచ్, హ్యాండ్ బ్యాగ్, పర్సులను పరీక్ష హాలులోకి అనుమతించబోమని టీఎస‌పీఎస్సీ స్పష్టం చేసింది. అభ్యర్థులు చెప్పులే వేసుకోవాలని, ఎవరూ బూట్లు ధరించొద్దని సూచించింది. కాగా రాష్ట్రంలో సుమారు 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీచేయగా.. 9.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,846 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

## కేంద్ర మంత్రివర్గ మార్పులు..

# తెలంగాణ నుంచి ఎవరికి ఛాన్స్?



### వర్షాకాలం సమావేశాల్లోపు కేంద్ర కేబినెట్‌లో మార్పులు

**కసరత్తు ప్రారంభించిన బీజేపీ నేతలు**

**సామాజిక సమీకరణాలపై దృష్టి**

**తెలంగాణ నుంచి మరొకరికి ఛాన్స్ ఉంటుందనే వార్తలు**


హైదరాబాద్: వచ్చే ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. బీజేపీ అధిష్టానం కీలక వ్యూహాల దిశగా అడుగులు వేస్తోంది. పార్టీలో సంస్థాగత మార్పుల నుంచి.. కేంద్ర మంత్రివర్గం మార్పులు వరకు పలు మార్పులకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో పార్టీ అగ్రనేతలు మోదీ, అమిత్ షా, నడ్డా, బీఎల్ సంతోష్ తదితర నేతలు ఇందుకు సంబంధించి కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో తెలంగాణ రాష్ట్రానికి ప్రాధాన్యం ఉంటుందా? రాష్ట్రం నుంచి మరో నేతకు మంత్రి వర్గంలో ఛాన్స్ లభిస్తుందా? అనే చర్చ మొదలైంది.

**మరొకరికి అవకాశం!**

బీజేపీ అగ్రనేతలు.. కేబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా.. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం కల్పించే యోచనలో ఉందని తెలుస్తోంది. వీటిని దృష్టిలో పెట్టుకుంటే.. ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న తెలంగాణ రాష్ట్రం నుంచి మరొకరికి ఛాన్స్ గ్యారెంటీ అనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇక.. సామాజిక సమీకరణాలను చూసుకుంటే.. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావుకు అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో నిజామాబాద్ ఎంపీ, బీసీ వర్గానికి చెందిన ధర్మపురి అరవింద్‌కు కూడా చోటు కల్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కేబినెట్ పదవిలో ఉన్న కిషన్ రెడ్డిని కొనసాగిస్తారని, అధిష్టానం పట్ల ఆయనకున్న విధేయత, నిబద్ధత వంటి అంశాలే కిషన్ రెడ్డికి అనుకూల అంశాలు నిలిచాయని.. దీంతో కిషన్ రెడ్డిని కొనసాగించడం గ్యారెంటీ అని తెలుస్తోంది.

**బండిని సారథిగానే..**

వాస్తవానికి గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారం ప్రకారం.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి విషయంలో మార్పు జరుగుతుందని.. ఆయన పట్ల పార్టీలోనే వ్యతిరేకత ఉందనే వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో బండి సంజయ్‌ను అధ్యక్ష స్థానం నుంచి తప్పించి కేంద్ర మంత్రి పదవి ఇస్తారనే వార్తలు కూడా వినిపించాయి. అయితే.. తాజాగా రెండు రోజుల క్రితం అమిత్ షా ఇచ్చిన హామీ



ప్రకారం.. బీజేపీ రాష్ట్ర సారథిగా బండి సంజయ్‌నే కొనసాగించనున్నారు. దీంతో ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవచ్చనే ప్రచారం జరుగుతోంది.

'రాష్ట్రంలో బీజేపీకి మొత్తం నలుగురు ఎంపీలు ఉంటే.. బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇద్దరు ఇప్పటికే సముచిత స్థానాల్లో ఉన్నారు. దీంతో వీరికి బదులు మిగతా వారిని కేబినెట్ విస్తరణకు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది' అని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

**అసంతృప్త నేతలకు సముచిత హోదాలు..**

మరోవైపు బండి సంజయ్‌కు మంత్రివర్గంలో అవకాశాలు తక్కువే అని ఖరారవుతున్న నేపథ్యంలో.. పార్టీలోని అసంతృప్త నేతలకు పార్టీలోనే సముచిత హోదాలు కల్పించి, ప్రాధాన్యం ఇస్తామని బీజేపీ అధిష్టాన వర్గాలు చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో ఈటెల రాజేందర్‌కు ప్రచార కమిటీ అధ్యక్ష పదవి కట్టబెడతారనే చర్చ మళ్లీ మొదలైంది. అంతేకాకుండా.. రాజగోపాల్ రెడ్డికి సైతం రాష్ట్ర స్థాయిలో మంచి హోదా కల్పించడం, ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఏదో ఒక రాష్ట్రానికి పార్టీ పరిశీలకునిగా కీలక పదవి ఇచ్చే అవకాశాలున్నాయనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి.

**ఏపీ నుంచి ఆ నేతకు గ్యారెంటీ..**

మరోవైపు.. వచ్చే ఏడాది లోక్‌సభ ఎన్నికలతోపాటు శాసనసభ ఎన్నికలు జరగనున్న మరో తెలుగు రాష్ట్రం ఏపీ విషయానికొస్తే.. ఈసారి కేబినెట్ విస్తరణలో ఏపీకి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ క్రమంలో.. కేబినెట్ రేసులో ప్రధానంగా ఇద్దరు నేతల పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ఒకరు సీఎం

- మిగతా 2వ పేజీలో

## అన్ని పార్టీల్లో కేసీఆర్ కోవర్టులు

**పార్టీలను బలహీనపర్చేందుకే.. ప్రగతిభవన్ కేంద్రంగా ఓ శాడిస్టుకు పవర్**

**కేటీఆర్.. ఆ సైకో ఆగడాలను స్విచ్ ఆఫ్ చేయండి**

**హుజూరాబాద్ ఫలితమే రాష్ట్రంలో రిపీట్ అవుతుంది**

**అంగీలు మార్చినంత ఈజీగా పార్టీలు మారను: ఈటల**



గజ్వేల్, జూన్ 30: కాంగ్రెస్, బీజేపీ సహా అన్ని పార్టీల్లోనూ కేసీఆర్‌కు కోవర్టులు ఉన్నారని బీజేపీ రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. కోవర్టుల సహకారంతో ఆయా పార్టీలను బలహీనపర్చడమే కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రగతిభవన్ కేంద్రంగా ఓ సైకో, శాడిస్టుకు అధికారాన్ని అప్పగించారని ధ్వజమెత్తారు. హుజూరాబాద్ ప్రజలపై దౌర్జన్యం చేయమని ఆయనకు ఆదేశాలిచ్చారా? అని ప్రశ్నించారు. "కేటీఆర్ గారు.. నా భద్రత గూర్చి తర్వాత చూద్దురు కానీ.. ప్రగతిభవన్ నుంచి ఆదేశాలు అందుకుని విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న సదరు వ్యక్తిని ఆపండి. అతడి ఆగడాలను స్విచ్ ఆఫ్ చేయండి" అని సూచించారు. తన ప్రాణాల గురించి తానెప్పుడూ బాధ పడడం లేదని, ప్రజలే తనను కాపాడుకుంటారని పేర్కొన్నారు. అంగీలు మార్చినంత ఈజీగా ఈటల పార్టీలు మార్చడని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములను కేసీఆర్ చెరబడుతున్నారని ఈటల ధ్వజమెత్తారు. గజ్వేల్ నియోజకవర్గంలోని వంటిమామిడి నుంచి కొండపాక వరకు నిరుపేదల భూములను తక్కువ ధరకు సేకరించి ఉన్నత వర్గాలకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల పరిధిలోని

- మిగతా 2వ పేజీలో




## పోడు భూముల పట్టాల పంపిణీ

హైదరాబాద్, జూన్ 30, (వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా పోడు భూముల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతోంది. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించి లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. మహిళల పేరు మీదనే పట్టాలు పంపిణీ చేస్తున్నట్లుగా సీఎం తెలిపారు. అంతేకాక, వారికి రైతు బంధ నిధులను కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల రైతులపై గతంలో నమోదైన కేసులను ఎత్తివేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు.అతి తక్కువ కాలంలోనే తెలంగాణలో మంచి ప్రగతి సాధించామని చెప్పారు. తెలంగాణలో అన్ని వర్గాల వారికి 24 గంటల కరెంటు వస్తుందని, ఈ ఘనత విద్యుత్ శాఖలోని ప్రతి ఒక్కరికి దక్కుతుందని అన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఆసిఫాబాద్‌కు చేరుకున్న ఆయన ముందుగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం కుమ్రంభీం చౌరస్తాలో కుమ్రంభీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత కలెక్టరేట్‌లో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. అక్కడ పురోహితులు సీఎం కేసీఆర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం కేసీఆర్.. కలెక్టర్‌ను ఆయన కార్యాలయంలో సీట్లో కూర్చోబెట్టారు. కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. ఆ తర్వాత కలెక్టర్.. సీఎం కేసీఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు.

## తెలంగాణ ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలి

### 3 విభజన హామీల్లో ఒక్కటీఅమలు చేయలేదు.. కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తరలించారు: కేటీఆర్



వరంగల్, జూన్ 30, (వాయిస్ టుడే): వరంగల్ ప్రజలకు ఇచ్చిన మాట తప్పిన ప్రధాని నరేంద్ర మోడీ క్షేమపణ చెప్పిన తర్వాతే వరంగల్ కు రావాలి అని మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మరో పదిరోజుల్లో నరేంద్ర మోడీ వరంగల్ కు వస్తున్నారు.. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజల తరుపున అడుగుతున్నానని ట్రైబల్ యూనివ్సటీ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. బయ్యారంలో ఉక్కు కర్మాగారం పెడతాం అన్నారు.. ఎందుకు ఉక్కు పరిశ్రమ పెట్టడం లేదు.. వరంగల్ కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెడుతాం అని మాట తప్పారన్నారు. రైళ్లు తయారీ కేంద్రం పెడతామని చెప్పి ఇప్పుడు మెకానిక్ ఫాక్టరీ పెడతా అంటున్నారు అని కేటీఆర్ విమర్శించారు. వీటన్నింటిపై మాట తప్పినందుకు మోదీ క్షమాపణ చెప్పి రావాలన్నారు. పోడు

- మిగతా 2వ పేజీలో

## 'జనగర్జన'తో ఎన్నికల శంఖారావం



**ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా విజయవంతం చేస్తాం**

**కాంగ్రెస్ పోరాటం ఫలితంగానే పోడుభూములకు పట్టాలు: పీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి**

**ఖమ్మంలో సభ ఏర్పాట్ల పరిశీలన**

ఖమ్మం, జూన 30: జనగర్జన సభతో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం పూరించబోతోందని, రాష్ట్రానికి పట్టిన చీడ, పీడను వదిలించడమే లక్ష్యంగా ఈ సభ జరగబోతోందని పీసీసీ అధ్యక్షుడు ఎ.రేవంతరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు శుక్రవారం ఖమ్మం వచ్చిన ఆయన ఖమ్మం మాజీఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితోపాటు, ఎమ్మెల్యేలు సీతక్క , పొదెం వీరయ్య కేంద్రమాజీమంత్రి బలరాంనాయక్, మాజీ ఎంపీలు మధుయాష్కీ , హనుమంతరావు, రాజయ్య,

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం 1 జులై 2023

## కేంద్ర మంత్రివర్గ మార్పులు.. తెలంగాణ నుంచి ఎవరి ఛాన్స్?

(మొదటి పేజీ తరువాయి)

రమేశ్ కాగా, మరొకరు బీజేపీ జనరల్ సెక్రటరీ సత్య ప్రకాష్. అయితే.. పార్టీలో అందరితో కలిసి నడవడం, ఆర్థిక బలం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే సీఎం రమేశ్‌కు ఎక్కువ ఛాన్స్‌లు ఉన్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

**ఎలక్షన్ టీమ్‌గా:**

ఇదిలా ఉండగా.. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేపట్టనున్న కేబినెట్ మార్పుల విషయంలో.. కొత్త కేబినెట్‌ను ఎలక్షన్ టీమ్‌గా రూపొందించాలని బీజేపీ అగ్రనేతల వ్యూహంగా తెలుస్తోంది. ఈ క్రమంలో పలువురు మంత్రులకు ఉద్వాసన పలికి కొత్త వారికి చోటు కల్పించనున్నారు. వాస్తవానికి 2021 తర్వాత కేబినెట్ విస్తరణ జరుగుతుంది. అప్పుడు 18 మందికి ఉద్వాసన పలికి.. కొత్త వారికి స్థానం ఇచ్చారు. అదే తరహాలో ఈసారి కూడా కనీసం 20 మందిని తీసి.. వారి స్థానంలో కొత్త వారిని.. ముఖ్యంగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలకు చెందిన వారిని నియమించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

**వర్షాకాల సమావేశాల లోపే..**

మొత్తంగా చూస్తే కేబినెట్‌ను వర్షాకాల సమావేశాలు ప్రారంభమయ్యేలోపే పూర్తి చేసి.. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి పార్లమెంట్ సమావేశాలపై అవగాహన, ఆయా శాఖలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. అంతేకాకుండా వర్షాకాల సమావేశాలు.. ఈ సారి పార్లమెంట్ నూతన భవనంలో జరుగుతుండడం విశేషం.

**ఆశించిన ఫలితంపై భిన్నాభిప్రాయాలు..**

ఎన్నికలే లక్ష్యంగా కొత్త కేబినెట్ కూర్పు చేస్తున్న నేపథ్యంలో దీనివల్ల ఆయా రాష్ట్రాల్లో పార్టీకి కలిగే ప్రయోజనాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పదవులు పొందని నాయకుల్లో.. అసంతృప్తి ఏర్పడే ప్రమాదం ఉందని.. అదే విధంగా.. వారు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేందుకు ఆసక్తి చూపరని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. అయితే.. పదవులు పొందిన నాయకులు మరింత హుషారుగా పని చేస్తారని.. పార్టీలోని ఇతర వర్గాలను కూడా ముందుకు నడిపించేందుకు ఉత్సాహం చూపుతారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కానీ.. కేబినెట్ పదవులు ఇచ్చినంత మాత్రాన.. అందుబాటులో ఉన్న కొన్ని నెలల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం కొత్త మంత్రులకు సాధ్యం కాదని.. తెలంగాణ రాష్ట్రంలో పలు హామీలు పెండింగ్‌లో విషయాన్ని బీజేపీ అగ్రనేతలు గమనించాలని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

ఇప్పటికే నిజామాబాద్‌లో పసుపు బోర్డ్ ఏర్పాటు లేదని చెప్పడం, అదే విధంగా కోచ్ ఫ్యాక్టరీల నిర్మాణం విషయం లోనూ స్పష్టమైన హామీ, కార్యాచరణ లేకపోవడంతో.. అధికార బీఆర్ఎస్ వీటిని అస్త్రంగా మార్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

ఇలా ఎన్నో ప్లస్‌లు, మైనస్‌లతో పరిస్థితులు ఉన్న సమయంలో కేబినెట్ విస్తరణ, తెలంగాణ ఎన్నికల్లో ప్రభావం ఆసక్తికరంగా మారిందనేది వాస్తవమని విశ్లేషకులు అంటున్నారు.




## తెలంగాణ ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)



పట్టాల పంపిణీ ద్వారా 4లక్షల 6 వేల ఎకరాలు 1.50 లక్షల మంది రైతులకు మేలు జరుగుతుందని.. ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే 24, 972 మంది రైతులకు 70, 434 ఎకరాల భూమిని పంపిణీ చేస్తున్నామన్నారు. జల్ జంగల్ జమీన్ అనే కొమురం భీం నినాదంతో అన్ని తండాలకు మంచినీరు అందిస్తున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. బిందెలు, కుండలు పట్టుకుని ఆడపడుచులు రోడ్డు పైకి వచ్చే పరిస్థితి తెలంగాణలో లేకుండా పోయిందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. హరిత హారం పేరుతో చెట్ల పెంపకంతో పాటు ఇప్పుడు గిరిజనుల అభివృద్ధి కోసం పోడు పట్టాలు పంపిణీ చేసి భూమి కూడా ఇస్తున్నామన్నారు. 6 శాతం ఉన్న గిరిజనులు, ఆదివాసీల రిజర్వేషన్ ను 10 శాతంకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని కేటీఆర్ అన్నారు. పోడు భూములకు పట్టాలు పొందడంతో పాటు రైతు బంధు, రైతు భీమా పొందుతున్నారు. జిల్లాల పునర్విభజన తరువాత మీకు పాలన అందుబాటులోకి వచ్చింది అని కేటీఆర్ తెలిపారు. 10 మంది డాక్టర్లు లేని మహబూబాబాద్ సర్కారు దవాఖానకు 110 మంది వైద్యులు వచ్చారు.. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోవద్దు.. ఆచరణ సాధ్యం కాని హామీలతో మీ ముందుకు వస్తున్నారు.. వారి మాటలు వింటే మీరు మోసపోతారు అని మంత్రి కేటీఆర్ అన్నారు.అంతకు ముందు గుమ్మడూరులోని రామచంద్రాపురం కాలనీలో 200 డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇంటిపేపర్లను అందజేశారు. అంతకుముందు మానుకోటలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రూ.50 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం రూ.5 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్, ఫ్రూట్స్, ఫ్లవర్ మార్కెట్లను ప్రారంభించారు.

## అన్ని పార్టీల్లో కేసీఆర్ కోవర్టులు

నిర్వాసితులకు ఉపాధి కల్పించడంలో కేసీఆర్ విఫలమయ్యారని విమర్శించారు. తమ ఎమ్మెల్యేను కలిసే భాగ్యం గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని, హుజురాబాద్ ఫలితమే రాష్ట్రంలో రిపీట్ అవుతుందని స్పష్టం చేశారు. తమ గొంతు నొక్కే ప్రయత్నం మాని, ప్రజలకు ఏం చేయాలో ఆలోచన చేయాలని సీఎంకు హితవు పలికారు. కాగా, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి పోస్టులపై ఈటల స్పందిస్తూ.. ఒకరి గౌరవానికి భంగం కలిగే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని, అందరికీ గౌరవం ఇస్తూ గౌరవాన్ని పొందాలని, వయస్సు పెరిగే కొద్దీ మరింత గౌరవాన్ని పొందాలని అభిప్రాయపడ్డారు. కాగా, గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని హరిత రెస్టారెంట్ వద్ద ఈటల రాజేందర్‌ను సొసైటీ ఫర్ ఎర్త్ జస్టిస్, సంఘమిత్ర వాకింగ్ ఫౌండేషన్, సోషల్ డెమోక్రాటిక్ ఫోరం సభ్యులు కలిశారు. మూసీ నది ప్రక్షాళన విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఈటల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనకు ఏటా నిధులు విడుదల చేస్తామని గతంలో కేసీఆర్ చెప్పారని, తొమ్మిదేళ్లవుతున్నా ఒక్క అడుగు ముందుకు పడలేదన్నారు.

# 'జనగర్జన'తో ఎన్నికల శంఖారావం

(మొదటి పేజీ తరువాయి)



మాజీమంత్రి సంబాని చంద్రశేఖర్, కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస అధ్యక్షుడు జావీద్ తదితర నాయకులతో కలసి ఎస్ఆర్ గార్డెన్స్ వెనుక వందెకరాల స్థలంలో జరగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ హాజరయ్యే ఈ సభలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన అనుచరులు కాంగ్రెసలో చేరబోతున్నారని, అలాగే సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తన పీపుల్‌మార్చ్ పాదయాత్రను ముగించబోతున్నారన్నారు. సభ విజయవంతమైందన్న భయంతోనే జిల్లాకు చెందిన మంత్రితోపాటు మరికొందరు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, గోడలు కట్టినా ప్రజలు గోడలు దూకి వస్తారని, అడ్డుపడితే తొక్కుకుంటూ వస్తారని పేర్కొన్నారు. ఆర్టీసీ నుంచి 1500 బస్సులు అడిగి అందుకయ్యే ఖర్చు కింద రూ. 2కోట్లు పొంగులేటి చెల్లించేందుకు సిద్ధమైతే కుట్రపూరితంగా బస్సులు ఇవ్వడం లేదన్నారు. ఖమ్మంజిల్లా ప్రజలు చైతన్యవంతులని, రాష్ట్రానికే ఆదర్శవంతులని, 2014, 2018లో టీఆర్ఎసకు ఒక్కసీటు మాత్రమే ఇచ్చారన్నారు. ఈసారి ఆ ఒక్కసీటు కూడా ఉండకూడదని, ఖమ్మంజిల్లాలో పదికి పదిసీట్లు గెలిస్తే తెలంగాణలో మేం 80సీట్లు గెలిపిస్తామని, తద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుందన్నారు. ఖమ్మంజిల్లాలో కాంగ్రెసకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క , రేణుకాచౌదరి రెండుకళ్లని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మూడో కన్నుగా ఉండబోతున్నారని, ఆయన మూడోకన్ను తెరిస్తే బీఆర్ఎస్ భస్మకావడం ఖాయమన్నారు. పొంగులేటి కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలను కాదని ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెసలోకి వచ్చి కేసీఆర్‌ను దించేందుకు పోరాటం చేయబోతున్నారన్నారు. గతంలో కాంగ్రె స్ చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభు త్వం పోడురైతులకు పట్టాలు ఇస్తోందని, జనగర్జన సభకు భయపడి ఎప్పు డూ ఫామ్‌హౌసలో ఉండే కేసీఆర్ పోడుభూముల పట్టాల పంపిణీకి బయటకు వచ్చారన్నారు. మాజీ ఎంపీ పొంగు లేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో ఏర్పాటుచేస్తున్న సభను విఫలం చేసేందుకు అవరోధాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలు స్వచ్ఛంధంగా తరలిరావాలని, ఏ కష్టం వచ్చినా రేవంతరెడ్డి, తాను ఉన్నామని భయపడవద్దన్నారు. కాంగ్రెస్ నేత మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ ఖమ్మంలో కేసీఆర్ దొంగ దీక్ష చేశారని ఆరోపించారు. అనంతరం రేవంతరెడ్డి కాంగ్రెస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కమిటీతో సమావేశమై సభ నిర్వహణలో ఒక్కరు భాగస్వా మ్యం కావాలని కోరారు. సభ పూర్తయ్యేవరకు రాష్ట్రనేతలంతా ఖమ్మంలో ఉండి సమన్వయం చేస్తారని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రాబోవని స్పష్టంచేశారు. మరోవైపు ఆదివారం తెలంగాణ జనగర్జన సభకు రాహుల్‌గాంధీ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఖమ్మం నగరంలో స్వాగత బ్యానర్లు ఏర్పాటు చేశారు.

**భట్టితో రేవంత భేటీ.. కలిసి భోజనం**

హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్లే క్రమంలో రేవంతరెడ్డి పీపుల్స్‌మార్చ్ పాదయాత్రలో ఉన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను తల్లంపాడులో కలిశారు. కొంతసేపు భేటీ అనంతరం శిబిరం వద్ద భట్టితో కలిసి భోజనం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడిన రే వంతరెడ్డి.. భట్టి విక్రమార్క ఆదిలాబాద్‌నుంచి ఖమ్మం వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర కాంగ్రెసకే పరిమితం కాదని.. రాష్ట్రంలోని నాలు గు కోట్లమంది ప్రజలకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు. ఊరూరూ తిరిగి కేసీఆర్ చేతిలో మోసపోయిన బాధితులను కలిసి వారికి భరో సా కల్పించారని, ఈక్రమం లో చూసిన సమస్యలు వాటి పరిష్కారమే కాంగ్రెస్ మే నిఫోస్టోగా ఉంటుందన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి**


**గద్దర్, వీహెచ్‌తో కలిసి పొన్నెకల్‌లో పైలాన ఆవిష్కరణ**

ఖమ్మం రూరల్: రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎసను గద్దె దించడమే తన పాదయాత్ర లక్ష్యమని, పాదయాత్రలో దృష్టికి వచ్చిన సమస్యలను తమ మానిఫెస్టోలో పెడతామని సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శుక్రవారం ఖమ్మంరూరల్ మండలం తల్లంపాడు నుంచి ప్రారంభమైన భట్టి పాదయాత్ర రాత్రికి కోదాడ క్రాస్‌రోడ్డుకు చేరుకుంది. ఈ క్రమంలో పాదయాత్రకు చిహ్నంగా పొన్నెకల్లు వద్ద నిర్మించిన 20అడుగుల పైలాన్‌ను ప్రజాగాయకుడు గద్దర్, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో భట్టి మాట్లాడుతూ ఖమ్మం సభ వేదికగా పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని, కొలువులు రాక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ యువత తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేరుస్తామన్నారు.

## నేటి నుంచి టీ-డయాగ్నోస్టిక్స్‌లో 134 టెస్టులు

హైదరాబాద్, జూన్ 30: టీ- డయాగ్నోస్టిక్స్‌లో ఇప్పటివరకు 57 టెస్టులు అందుబాటులో.. ఇకపై 134 టెస్టులు అందుబాటులో ఉండనున్నాయి. కొత్తగా 8 జిల్లాల్లో పాథాలజీ, 16 జిల్లాల్లో రేడియాలజీ హబ్‌లు ఏర్పాటు చేస్తుండగా, వాటిని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం ప్రారంభించనున్నారు. కాగా, టీ-డయాగ్నోస్టిక్స్‌లో కొత్తగా అందుబాటులోకి వస్తున్న టెస్టుల్లో.. ప్రైవేటు ల్యాబుల్లో రూ. 500 నుంచి రూ. 10 వేల వరకు ఖర్చయ్యే టెస్టులు కూడా ఉన్నాయని, ఇక నుంచి ఆ టెస్టులు ఉచితంగా చేస్తున్నట్లు వైద్యఆరోగ్యశాఖ వెల్లడించింది.

## బర్మా టేకుపై భగవంతుడి విశ్వరూపం



బోయినపల్లి: యుద్ధరంగంలో అర్జునుడికి విశ్వరూపం చూపుతూ శ్రీకృష్ణుడు చెప్పిన మాటలివి. ఆ శ్లోకం స్ఫూర్తిగా.. హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లికి చెందిన అనూరాధ టింబర్స్ ఇంటర్నేషనల్‌కు చెందిన చదలవాడ శరత్ బాబు, కిరణ్ బర్మా టేకుపై చెక్కించిన శ్రీ శేష శయన శ్రీ మహావిష్ణుమూర్తి ప్రతిమ ఇది! 21 అడుగుల పొడుగు.. 8.5 అడుగుల ఎత్తు.. 20 అడుగుల కైవారంతో దీన్ని బర్మాలో చెక్కించి భారత్‌కు తెప్పించారు. చిత్రకారుడు గిరిధర్ గౌడ్ ఈ కళాఖండానికి ప్రాణం పోశారు. దీన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు శనివారం ఆవిష్కరించనున్నారు. రూ.20-30 కోట్ల విలువైన ఈ ప్రతిమను ఎయిర్‌పోర్ట్‌లో లేదా ఏదైనా దేవాలయంలో ఉంచాలని భావిస్తున్నారు.

# గిరిజనుల ఏళ్లనాటి గోస తీర్చాం

**పండుగలా పోడుపట్టాల పంపిణీ**

**కాంగ్రెస్ వస్తే కరెంటు కోతలొస్తాయి.**

**దిక్కులేనోళ్లంతా ఒక్కటయ్యారు.. అయినా మాకేం నష్టం లేదు**

**ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీషరావు**

**మంత్రి పువ్వాడతో కలిసి ఇరుజిల్లాల్లో పోడుపట్టాలు పంపిణీ**



కొత్తగూడెం/ఖమ్మం, జూన 30 : పోడు పట్టాలు అందజేసి గిరిజనుల ఏళ్లనాటా గోస తీర్చామని, వారికి హక్కులు కల్పించడంతో పాటు మరో పది రకాల ప్రయోజనాలను కూడా సమకూర్చామన్నాని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖామంత్రి తన్నీరు హరీషరావు పేర్కొన్నారు. శుక్రవారం పాల్వంచలోని సుగుణ ఫంక్షన్‌హాలు, ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి పోడు రైతులకు హక్కు పత్రాలు అందజేశారు. తొలుత పాల్వంచలో హరీష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పోడు పట్టాల పంపిణీని పండుగలా నిర్వహిస్తున్నామని, దీంతో ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. రాష్ట్రంవ్యాప్తంగా 4లక్షల6వేల పట్టాలు ఇస్తుంటే ఒక్క భద్రాద్రి జిల్లాలోనే 1,51,195 వేల ఎకరాలకు పత్రాలిస్తున్నామన్నారు. పట్టాలు పొందిన ప్రతీ రైతుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత, రైతుబంధు పథకాలను వర్తింపజేస్తోందన్నారు. ఇకపై పోడు రైతుల వద్దకు ఏ అధికారి రాడని, భయం లేకుండా సాగుచేసుకోవచ్చన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే పరిహారం పొందడానికి అర్హులవుతారని వ్యవసాయ మార్కెట్, సహకార సంఘాల్లో సభ్యులుగా ఉండబోతున్నారని, బ్యాంకుల్లో పంట రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇక ఇప్పటివరకు ఉన్న అటవీ కేసులను ఎత్తివేసే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్రరావాణాశాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రెక్కాడితేకాని డొక్కాడని కుటుంబాలకు పోడు పట్టాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, ఎంతో విలువైన భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను భూ యజమానులను చేస్తున్నామన్నారు. భద్రాద్రి జిల్లాలో సుమారు 50వేల కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ పోడు సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇందుకు సీఎంకు కృతజ్ఞతలు అన్నారు. బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత, ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదివాసీల దేవుడని, త్వరలోనే పోడు భూముల విషయంలో గతంలో గిరిజనులపై పెట్టిన కేసులను ఎత్తివేసేందుకు ఆయనతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. శతాబ్దాల నాటి సమస్యకు దశాబ్దకాలంలోనే పరిష్కారం చూపిన ఘనుడు కేసీఆర్ ప్రశంసించారు. కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, ఎస్పీ డాక్టర్ వినీత, అటవీ అధికారి రంజిత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన దిండిగాల రాజేందర్, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, జిల్లా అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, పోడురైతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఇటీవల గుండెపోటుతో మరణించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం ఖమ్మం చేరుకున్న ఆయన తొలుత పాత కలెక్టరేట్‌లోని మెడికల్ కళాశాల ఏర్పాటు పనులను పరిశీలించారు. అనంతరం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి పోడు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా హరీషరావు మాట్లాడుతూ మాట్లాడితే తమ పాలన మళ్లీ తెస్తామని అంటున్నారని, కాంగ్రెస్ పాలన అంటే కరెంటు కోతలు, కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్సఫార్మర్లు, ఖాళీ బిందెలతో పడిగాపులు, ధర్నాలు, కరెంటు కోసం ఒత్తులేసుకుని చూసిన రోజులేనా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే కరెంటు కోతలే వస్తాయన్నారు. నాడు 2009 ఎన్నికల మానిఫెస్టోలో తండాలు, గూడేలను గ్రామపంచాయతీలు చేస్తామని.. ఐదేళ్లు అధికారంలో ఉన్నా చేయకుండా మోసగించిందన్నారు. కానీ కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం 2471 గ్రామపంచాయతీలు చేశారన్నారు. గిరిజన సంక్షేమం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ఎంతో కృషిచేస్తున్నామన్నారు. అధికారంలో ఉన్నప్పుడూ ఏమీ చేయని కాంగ్రెసోళ్లు ఎన్నికలు రాగానే ఇస్త్రీ చొక్కా, ప్యాంటు వేసుకుని బయలుదేరతారని, ఎన్నికలున్నా.. లేకపోయినా బీఆర్ఎస్ ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. తాము వద్దనుకుని పక్కనపెట్టినోళ్లు.. దిక్కులేక కాంగ్రెసలో చేరుతున్నారని, వారంతా ఒక్కటైనా తమకొచ్చే నష్టమేంలేదని, తమకు పట్టిన శని వదిలిందని, వచ్చే ఎన్నికల్లో గత ఎన్నికల ఫలితాలకు భిన్నంగా ఉండబోతున్నాయన్నారు.

# ఆషాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**అంబర్ పేట:- జూన్ 30 (వాయిస్ టూ దే):** తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాతనే ఆషాడ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అంబర్ పేట లోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద జులై 16 వ తేదీన నిర్వహించే బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి బోనాల ఉత్సవాలకు సరైన ఏర్పాట్లు చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మన సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ ఘనంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అంతేకాకుండా బోనాలను ప్రజలు గొప్పగా జరుపుకోవాలనే ఉద్దేశంతో వివిధ ఆలయాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను విడుదల చేసిందని వివరించారు. దేశంలో ప్రైవేట్ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ఈ నెల 22 వ తేదీన గోల్కొండ లో బోనాలు ప్రారంభామైనాయని, వచ్చే నెల 9 వ తేదీన సికింద్రాబాద్ మహంకాళి బోనాలు నిర్వహించడం జరుగుతుందని, 16 వ తేదీన హైదరాబాద్ బోనాలు జరుగుతాయని పేర్కొన్నారు. బోనాల ఉత్సవాలకు వారం ముందే ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. వచ్చే నెల 10, 11 తేదీలలో 16 వ తేదీన బోనాల ఉత్సవాలు నిర్వహించే ఆలయాలకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఎంతో గొప్పగా నిర్వహించే బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు వస్తారని, ఎలాంటి ఆటంకాలు కలగకుండా వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రశాంత వాతావరణంలో వైభవంగా బోనాలను నిర్వహించేలా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం, ఆలయాల వద్ద భారికేడ్ లను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. భక్తులు, వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారిమల్లించే విధంగా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయాల పరిసరాలలో, బోనాలను తీసుకొచ్చే రహదారులలో ఎక్కడా సీవరేజ్ లీకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భక్తులకు త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహంకాళి ఆలయం ముందున్న ప్రధాన రోడ్డు నిర్మాణం చేపట్టి భక్తులు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆలయాల పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూసేందుకు అదనంగా పారిశుధ్య సిబ్బందిని నియమించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పరిసరాలలో అవసరమైన చోట్ల అంతర్గత రహదారుల అభివృద్ధి పనులు కూడా చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులను బోనాలకు ఉత్సవాల నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో %మీూా% కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ లు పద్మ, విజయ్ కుమార్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, %ణజ% వేణుగోపాల్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, కాచిగూడ %ూజూ% శ్రీనివాస్, %+ఎవీజ జుజు% రాజు, స్ట్రీట్ లైట్ %జుజు% సంతోష్, %ూమీూ% జ్యోతిబాయి, తహసిల్దార్ లలిత, వాటర్ వర్క్స్ %+వీ% రామకృష్ణ, ట్రాన్స్ కో %ూణజు% శ్రీనయ్య, కల్చరల్ డిపార్ట్మెంట్ అధికారి నాగరాజు మరియు టిఆర్ఎస్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతం బీ-స్కూల్లో ప్రవేశాలు...

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** గీతం బిజినెస్ స్కూల్, హైదరాబాద్ (జీఎస్బీహెచ్)లోని ఎంబీఏ, బీబీఏ, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) అకాడమీ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీబీఏ (ఫైనాన్షియల్ మార్కెట్స్)తో పాటు బ్రిటన్కు చెందిన ఏసీసీఏ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీకాం (హానర్స్) లలో చేరడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ కుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలియజేశారు. గీతం ప్రవేశ పరీక్ష (గ్యాట్-2023), బృంద చర్చలు (GD), వ్యక్తిగత ఇంటర్వ్యూ (PI)ల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామన్నారు. క్యాట్/మ్యాట్/జీమాట్/ఎక్సాట్/ఆత్మా/ఎన్మాట్ స్కోర్లు ఉన్నవారికి గీతం ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుందని, అయితే బృంద చర్చలు, వ్యక్తిగత ఇంటర్వ్యూలు అందరికీ తప్పనిసరని డాక్టర్ ఉదయ కుమార్ స్పష్టం చేశారు. దరఖాస్తులు, సమాచార పత్రాలను www.gitam.edu వెబ్సైట్ నుంచి పొందవచ్చని, ఇతర వివరాల కోసం 95 42 42 42 54 / 59 లను సంప్రదించాలని డైరెక్టర్ సూచించారు.



# కేంద్రం బీసీల పట్ల చిన్నచూపు



**కాచిగూడ:- జూన్ 30 (వాయిస్ టూ దే):** కేంద్రం బీసీల పట్ల చిన్నచూపు అవలంభిస్తుందని, రాబోయే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడలోని అభినందన్ హోటల్లో ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా పిల్లా నివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ముఖ్యఅ తిధిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ బీసీ సమస్యల పరిష్కరానికై జూలై 25న నేలాది మందితో చలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బీసీలంటే భారతమాత బిడ్డలని, కేంద్ర ప్రభుత్వం బీసీల జోలికి వస్తే ఖబర్దార్ అని సూచించారు. కేంద్రం పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 75 యేండ్లు దాటిన బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, సమాజిక, రాజకీయ రంగాల్లో న్యాయం జరడంలేదని, బీసీలకు రావాల్సిన రాజ్యాంగపరమైన హక్కులను కల్పించకుండా కేంద్రం అణిచివేస్తుందన్నారు. కేంద్రం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లను ప్రవేశపెట్టాలని, క్రిమిలేయర్ను రద్దుచేయాలని, బీసీలు బీజేపిని తరిమికొట్టే రోజులు దగ్గర పడ్డాయని సూచించారు. ఈ కార్యక్రమంలో లాలకృష్ణ, నీల వెంకటేశ్, జి.సత్యం, సి.రాజేందర్, ఆనంతయ్య, సురేశ్, కిరణ్, సతీశ్, కృష్ణ, కె. నర్సింహగౌడ్, శ్రీనివాస్, నాగేశ్వర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# రాందేవ్ రావ్ ఆసుపత్రి వైద్యుడికి అపూర్వగౌరవం

## ఐఎస్సిసిఎం అధ్యక్షుడిగా డాక్టర్ శ్రీనివాస్ సామవేదం ఎన్నిక

**కూకట్ పల్లిబీ జూన్ 30(వాయిస్ టుడే):** ఇండియన్ సొసైటీ ఆఫ్ క్ర-ఓటికల్ కేర్ మెడిసిన్ (ఐఎస్సిసిఎం) నూతన అధ్యక్షుడిగా కూకట్పల్లిలోని రాందేవ్ రావ్ ఆస్పత్రిలో చీఫ్ ఇంటెన్సివ్ కేర్ స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాస్ సామవేదం ఎన్నికైయ్యారు. సుమారు 14000 మంది వైద్యులు సభ్యులుగా ఉన్న ఐఎస్సిసిఎం ప్రధాన కార్యాలయం ముంబాయిలో ఉందని, ఈ సోసైటీ ద్వారా వైద్యులు, నర్సులు, శాసకోశ నిపుణులకు క్రిటికల్ కేర్ విభాగంలో శిక్షణ తరగతును అందజేస్తారని ఆసుపత్రి వర్గాలు చెబుతున్నాయి. ఈ సోసైటీకి అధ్యక్షుడిగా 20 ఏళ్ళ తరువాత దక్షణ భారతదేశానికి చెందిన డాక్టర్ శ్రీనివాస్ సామవేదం ఎన్నికయ్యారని, ఈయన క్రిటికల్ కేర్ విభాగంలో 23 సంవత్సరాల అనుభవం కలిగి ఉన్నట్లు సమాచారం. ఈయన తన వైద్య వృత్తిలో మనదేశంతో పాటు విదేశాలలో కూడా అత్యుత్తమ కేంద్రాలలో శిక్షణ పొందారు.

# వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## వడ్డెర యూత్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

## మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి సహకారం

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** సీఎం కేసీఆర్ కృషితోనే వెనకబడిన వర్గాలకు ఆత్మ గౌరవ భవనాలు సాధ్యం కావడంతో పాటు, కనుమరుగవుతున్న కులాలకు జీవం కల్పించారని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో వడ్డెర కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు.




అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ మంజీర నగర్ లో ఏర్పాటు చేసిన వడ్డెర యూత్ అసోసియేషన్ నూతన కార్యాలయం భవనాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్ర రాజధానిలో అన్ని కులాలకు కోట్ల రూపాయల వ్యయంతో ఆత్మ గౌరవ భవనాలను నిర్మిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ భగాయత్లో కోట్ల విలువ చేసే ఎకరం స్థలంలో వడ్డెర ఆత్మ గౌరవ భవనాన్ని నిర్మించబోతున్నారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో వడ్డెరలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ గారు ఇటీవల ప్రకటించిన పాలిటెక్నిక్ కళాశాలను అమీన్పూర్ లోనే ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వడ్డెర కులస్తుల విజ్ఞప్తి మేరకు త్వరలోనే మినీ ఫంక్షన్ హాల్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో నిండు మనస్సుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు మల్లేష్, సీనియర్ నాయకులు ప్రమోద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యునుస్, చంద్రశేకర్, దాసు, రాములు, జగదీష్, కాలప్ప, వడ్డెర సంఘం ప్రతినిధులు, యువకులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండి కష్టసుఖాలు పాలుపంచుకోవడంలోనే ఆనందం

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని తుల్జా భవాని అమ్మవారిని మొక్కినట్లు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు... పటాన్ చెరువు మండలం చిట్కుల్ గ్రామం ఆదర్శ్ కాలనీలో స్వయంభు వెలసిన తుల్జా అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, అమ్మవారి కృప వల్ల ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేసే అవకాశం కలిగి ఉండాలని ప్రార్థించానని తెలిపారు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలోనే ఆనందం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ బీఆర్ఎస్ తో దేశ రాజకీయాల్లో పెను మార్పులు సృష్టించి దేశానికి దిక్సూచిల నిలిచేలా కృషి చేస్తున్నారని తెలిపారు ఇప్పటికే ఇతర రాష్ట్రాల నాయకుల సైతం బీఆర్ఎస్ వైపు ఎదురుచూస్తున్నారని తెలిపారు వీరందరి భాగస్వామ్యంతో అతిపెద్ద జాతీయ పార్టీగా బీఆర్ఎస్ అవతరించనుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలతోపాటు దేశంలో ఉన్న వారందరూ కేసీఆర్ వెంటనే నడిచి మంచి పాలన అందించే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు.



# సామాన్యుడు కొనలేనంతగా కూరగాయల ధరలు

## పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లిబీ జూన్ 30(వాయిస్ టుడే):** తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన నిత్యావసర వస్తువుల, కూరగాయల ధరలకు వ్యతిరేకంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి ఆధ్వర్యంలో శు క్రవారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోల లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గా రాణి, మేడ్చల్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, టీపీసీసీ సెక్రటరీ బండారి నవీన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సామాన్యుడు కొనలేనంతగా కూరగాయల ధరలు పెరిగిపోయాయని, ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే పెరిగిన కూరగాయల ధరలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయని, నిరుపేద కుటుంబాలు మాత్రమే కాకుండా చిరుద్యోగులు ప్రైవేటు కొలువులు చేసే మధ్య తరగతి ప్రజలకు ధరలు భారంగా మారాయని అన్నారు. కిలో టమాటా ధర కిలో రూ.30 ఉన్న 100 దాటిందని, పచ్చి మిర్చి కిలో రూ.40 లు ఉన్న రూ.150 లయ్యిందని, అల్లం రూ.300, వెల్లుల్లి రూ.200లు ఉన్నాయని, ఏంకొనాలో, ఎంతినాలో తెలియని పరిస్థితుల్లో జనం ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి దేవి, బాలానగర్ డివిజన్ అధ్యక్షురాలు రేణుక, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయ లక్ష్మి, కె పి హెచ్ బి డివిజన్ అధ్యక్షురాలు రజిత, మూసాపేట్ డివిజన్ అధ్యక్షురాలు జోజోమ్మ, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు కృష్ణ వేణి, వరలక్ష్మి, అచ్చమ్మ, ఫాతిమా, అమ్మాజీ , తార, కౌసల్య, సాయి భారతి, సీమలత, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, మధు మోహన్, జావేద్ అలీశేఖర్ గజానంద్, హేమంత్, ప్రదీప్ సింగ్ సిద్ధు, రుషి యాదవ్, భరత్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గ షాదిముబారక్ కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**జూబ్లీహిల్స్ జూన్ 30( వాయిస్** టుడే): జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ పండుగ వాతావరణం మధ్య రహమత్ నగర్ డివిజన్ కు చెందిన 58 మంది లబ్ధిదారులకు రూపాయలు 5,806,726 విలువగల షాదిముబారక్ మరియు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ దేశం లోనే ఎక్కడా లేని విదంగా మహిళల కోసం కల్యాణ లక్ష్మీ,కే.సీ.ఆర్ కిట్,షాదీ ముబారక్ వంటి పథకాలను తీసుకువచ్చి మహిళల స్వావలంబన కోసం,వారి సాధికారత కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అసలైన మహిళా బంధు గా నిలిచారని లి అన్నారు.. ఏ ఒక్క ఆడపిల్లల తండ్రి అప్పు లేకుండా పెళ్లిళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆడబిడ్డల ముఖాల్లో తెలంగాణ ప్రభుత్వం చిరునవ్వు తెచ్చిందని చెప్పారు. పైసా ఖర్చు లేకుండా ఇంటికి కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ కానుకలను ప్రభుత్వం అందించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి చేసి చూపించాం.. మరోసారి ఆశీర్వదించి గెలిపించండి

**కూకట్ పల్లిబీ జూన్ 30(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపీహెచ్బీ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో భాగంగా నిర్మాణ పనులను కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు పరిశీలించారు. శుక్రవారం తొమ్మిదవ ఫేసులోని రెండున్నర ఎకరాల పార్కు సంబంధించి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈ పార్క్ నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారని, కెపిహెచ్బిలోనే సకల సౌకర్యాలతో ఎక్కడా లేని విధంగా పార్క్ నిర్మాణం జరగబోతుందని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ఆయన తెలిపారు. ఇంత అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, కెపిహెచ్బి డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీతో తిరిగి మళ్ళీ ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును గెలిపించుకుంటామని ఆయన తెలిపారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శనివారం 1 జూలై 2023

# దళితబంధు మింగిన దొంగల ముఠా మీది.. మీరా కాంగ్రెస్ పార్టీని, మా నేతలను విమర్శించేది...?

## బీఆర్ఎస్ నాయకులను ఉతికి ఆరేసిన కాంగ్రెస్ నాయకులు




**ఉప్పల్ ,జూన్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి):-** ఆనాడు ఇందిరమ్మ దళితులకు ఇళ్లను కట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం, దళితుల సంక్షేమానికి పాల్పడింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం దళితుల కోసం దళితబంధు ఇస్తుంటే,అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు దొంగల ముఠాగా ఏర్పడి దళితులకు చేరకుండా మింగేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పైసకు పనికి రాని దొంగల ముఠాకు ఎంపీ రేవంత్‌రెడ్డిని, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజు,ఏ - బ్లాక్ ఎస్ .సి .సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారం అరుణ్, చిల్కానగర్ మహిళా అధ్యక్షురాలు సుశీల ,ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి ,చిల్కానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు గారు చల్ల ప్రభాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.దందాలు.. కబ్జాలే మీ బతుకు పేరుకు బీఆర్ఎస్ నాయకులు చేసేదంతా కూడా నిత్యం దందాలు భూ కబ్జాలు కానీ దయ్యాలు వేదాలను వల్లించినట్టుగా,పైకి మాత్రం నీతులు చెప్పితే ప్రజలు నమ్మే రోజులు పోయాయన్నారు. ఎదుటి వారిని విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని గట్టి హెచ్చరించారు. లేచిన కానుంచి దందాలు, కార్యక్రమాల పేరుతో చందాలు, భూకబ్జాలు చేసే మీ దొంగల ముఠా కాంగ్రెస్ నేతలను, ప్రజా ప్రతినిధులను విమర్శించే స్థాయి లేదన్నారు. కటిక పేదరికంలో ఉన్న దళితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన దళితబంధులో 40-60శాతం కమీషన్లు మింగుతున్న ఈ దొంగల ముఠాపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కబ్జాకోరు సంతోష్‌రెడ్డి.. జైలుకుపోయింది మరిచినవా

ఉప్పల్‌హిల్స్,కురుమనగర్‌లో స్కూల్ కోసం కేటాయించిన 1700 గజాల స్థలాన్ని వేముల సంతోష్‌రెడ్డి, అతడి ముఠా కబ్జాకు పాల్పడి జైలుకు పోయి వచ్చిందని లింగంపల్లి రామకృష్ణ గుర్తు చేశారు. జైలుకు పోయిన వచ్చినా కబ్జాలు ఆగలేదన్నారు. ఇదే కాకుండా గత కార్పొరేటర్ వద్ద అనుచరుడి ఉంటూ బుల్లెట్ బండిపై చక్కర్లు కొడుతూ ప్రజల నుంచి భారీగా వసూలు చేసిన చరిత్ర సంతోష్‌రెడ్డిదన్నారు. ఊరి నుంచి వచ్చేటప్పుడు మూట సంకల పెట్టుకొని వచ్చిన సంతోష్‌రెడ్డి.. ఈరోజు కోట్ల రూపాయలు ఎలా సంపాదించావో ఉప్పల్‌లో అందరికీ తెలుసన్నారు. రోజుకో లీడర్‌ను, సంవత్సరానికో పార్టీ మార్చే నీవు మా నాయకులను విమర్శించే అర్హత లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇప్పిస్తానని లక్షల్లో నీవు, నీ అయ్య వసూలు చేసిన చిట్టా త్వరలోనే బయట పెడుతామన్నారు. మస్కా నోరు మూసుకో.. ఇంకెంత కాలం మస్కా వేస్తూ జనాన్ని మోసం చేస్తావంటూ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ ప్రశ్నించారు. దళితవాడల్లో సీసీ రోడ్లను నిర్మిస్తుంటే కాంట్రాక్టర్ వద్ద కమీషన్లు అడిగి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్న దొంగవని మస్కాపై ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో డిపాజిట్ కూడా గల్లంతయ్యే పరిస్థితికి బీఆర్ఎస్‌ను దిగదార్చిన దొంగల ముఠా అంటూ మస్కాను హెచ్చరించారు. ఉప్పల్ నియోజకవర్గం లో అభివృద్ధి అంతా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అయిందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పెద్దోల్లను ప్రశ్నిస్తే పెద్ద నాయకుడివి అవుతావా.... అంతా నీ భ్రమ...?




**ఉప్పల్,జూన్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి):-** దొంగ ఓట్ల తో గెలిచిన ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు ఉప్పల్ డివిజన్ కు ఏం చేశారో చెప్పాలని,ఉప్పల్ అభివృద్ధికి కనీసం పైసా ఖర్చు చేయని ఎంపి రేవంత్ రెడ్డి ని ప్రశ్నించాక వేరే వారి గురించి మాట్లాడాలని ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి అన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పలువురు టీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. మంత్రి కేటీఆర్ ని,ఉప్పల్ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ని విమర్శించే స్థాయా నీదీ, పెద్ద నాయకులను విమర్శిస్తే పెద్ద నాయకుడివి అయితావని భ్రమలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్ రెడ్డి ఖబర్దార్..మరొక్కసారి విమర్శిస్తే ఉప్పల్ ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు చేయాల్సింది కేంద్ర ప్రభుత్వం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నిరసనలు చేపట్టడం వెనుక నీకు ఎంత అవగాహన ఉందో అర్థం అవుతుందని, నీ స్థాయి ఏ మేరకు ఉందో నీ వెనుక ఉన్న వారిని అడిగి తెలుసుకోవాలని వారు ఘాటుగా విమర్శించారు. ఉప్పల్ లో కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి ఒప్పందంతోలి పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని, జిహెచ్ఎంసి, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ఇచ్చిన నిధులను తామే తీసుకువచ్చినట్లు కలరింగ్ ఇవ్వడం కాదు, అబద్ధాలు చెప్పి ,ప్రచారాలు చేసుకోవడం కాదు,నిజాయితీగా పని చేసి చూపించు.అప్పుడే ప్రజలు నమ్ముతారని ఎంపీఆర్కు సూటి ప్రశ్న వేశారు. సోషల్ మీడియాలో పచ్చి అబద్ధాలు ప్రచారం చేసుకుంటూ నీ డబ్బా కొట్టుకుంటుంటే ఉప్పల్ ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన అన్నారు. పనిచేసే నాయకులను నీకు ప్రశ్నించే హక్కు లేదని,మొదటగా ఉప్పల్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవెర్చని,సమస్యలు పై దృష్టి సారించు.పదవుల కోసం, రోజు కొక వేశం వేసి ఇతరులను విమర్శించడం పబ్బం గడపడం మానుకోవాలన్నారు.

ఉప్పల్ కు శిల్పారామం తెచ్చింది మేము కాదా,మూసిని సుందరీకరించింది మేము కాదా అని,ఉప్పల్ భగయత్ సమస్యను పరిష్కరించింది మా ప్రభుత్వం కాదా,ఉప్పల్లో వరద ముంపు నివారణకు బ్రిడ్జిలు నిర్మించింది టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాదా,ఉప్పల్ కు అత్యంత ప్రతిష్టాత్మకంగా స్కైవాకు తెచ్చింది మేము కాదా,ఉప్పల్ నల్లచెరువును మీ హయాంలో కబ్జాలు చేస్తే...కాపాడి అభివృద్ధి చేసింది మేము కాదా,బస్తీల్లో ట్యాంకర్లతో ఇబ్బంది పడుతూ నీళ్ల కోసం ఇబ్బంది పడిన ఉప్పల్ ప్రజలకు ఇంటింటికి మంచినీరు అందించిన పార్టీ మాది కాదా, సీఎం కేసీఆర్ మాకు ఒకటే మాట చెప్పారు , పని చేతగానోడే మాటలు చెబుతూ, పబ్బం గడుపుతారు. పనిచేసేవాడు ఎప్పుడు చేసుకుంటూ ప్రజల తోటే ఉంటారు అని ఆయన అన్నారు. మేము చేసిన అభివృద్ధి ఏంటో నిరూపిస్తాం.. నువ్వు చేసింది ఏంటో చెప్పగలవా,బహిరంగ చర్చకు సిద్ధమేనా,ప్రజల ముందు తేల్చుకుందాంరా అని మంద ముల్ల పరమేశ్వర్ రెడ్డి కి సవాల్ విసిరారు.

**ప్రజలపై నమ్మకం ఉంటే....**

దమ్ముంటే,అభివృద్ధి చేసినా అనే నమ్మకం కుంటే.... కార్పోరేటర్ పదవికి రాజీనామా చెయ్ ... మళ్లీ పోటీ చేసి గెలిచి, నిరూపించు... అప్పుడు చూద్దాం అనీ ఉప్పల్ డివిజన్ బి అర్ ఎస్ పార్టీ హెచ్చరించింది. ఈ విలేకరుల సమావేశంలో ఉప్పల్ డివిజన్ బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మస్కా సుధాకర్,ఉపాధ్యక్షుడు అన్నే వెంకటేష్,కార్యదర్శి సురవి సత్యపాల్ రెడ్డి, కార్యదర్శి ఆంజనేయులు,కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి,డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షుడు వేముల వెంకట్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షుడు గొరిగే ఐలేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు చిలుగూరి శ్రీకాంత్,మహిళ అధ్యక్షురాలు అనితా రెడ్డి యూత్ అధ్యక్షుడు అరటికాయలు వంశీ ముదిరాజ్,యూత్ కార్యదర్శి భరత్ రెడ్డి,బి అర్ ఎస్ సీనియర్ నాయకులు టం టం వీరేశం,సోమసాని ప్రవీణ్,నాయబు వెంకటేశ్వర్ రావు, సల్ల శ్రీకాంత్, మహిళ నాయకురాలు పాశం హేమలత,నిర్మల,శ్యామల,తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నాం

## రూ. 4 కోట్ల 42.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంఖుస్థాపన... ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లిబీ జూన్ 30(వాయిస్ టుడే):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్థానిక కార్పొరేటర్లు కూడా నేతలతో కలసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూ. 4 కోట్ల 42 లక్షల 70 వేల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట, ఓల్డ్ హాఫీజ్ పేట్ ,ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, హుడా కాలనీ, దత్తసాయి ఎనక్లేవ్, ఆర్టీసీ కాలనీ, రామ కృష్ణా నగర్, మైత్రి నగర్ ఫేస్ 3, వైశాలి నగర్, ఉషోదయ ఎనక్లేవ్, ప్రజయ్ సిటీ, జనప్రియ నగర్, యూత్ కాలనీ, సాయినగర్ కాలనీలలో చెపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్, జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ 4 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మందమర్రి: పట్టణంలోని ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో శనివారం నిర్వహించూ గ్రూప్ 4 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ జయ కృష్ణారెడ్డి, లైజన్ అధికారి, మండల ఎంపీడీవో శశికళ లు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాలలో 360 మంది అభ్యర్థులు గ్రూప్ 4 పరీక్షకు హాజరవుతున్నారని తెలిపారు.ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేపర్ 1 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు 9:45 నిమిషాలకు, పేపర్ 2పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మధ్యాహ్నం 2:15 నిమిషాలకు లోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని,అనంతరం పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించబడరని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షకు హాజరు కావాలని, అభ్యర్థులు హాల్ టికెట్, ఒరిజినల్ ఐడి ప్రూఫ్, బాల్ పాయింట్ పెన్నులు తో మాత్రమే పరీక్షకు హాజరు కావాలని, చెప్పులు ధరించి మాత్రమే పరీక్షకు హాజరు కావాలని,బూట్లు ధరించి పరీక్షకు హాజరు కావద్దని సూచించారు.

# కె ఎస్ జి యువసేన 6వ వార్షికోత్సవం వేడుకలు

## కేక్ కట్టింగ్ చేసి యువసేన సభ్యులను సన్మానించిన : కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు:** కె.ఎస్.జి యువసేన జిన్నారం మరియు గుమ్మడిదల మండలం విభాగం ఏర్పాటై ఆరేండ్లు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ నివాసంలో యువసేన సభ్యులు వార్షికోత్సవం వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్టింగ్ చేసి యువసేన సభ్యులను శాలువాతో సన్మానించిన కాట సుధా శ్రీనివాస్ గౌడ్





# ఉప్పల్ భగాయత్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని హెచ్ఎండిఏ ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన అసోసియేషన్ సభ్యులు

ఉప్పల్,జూన్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి):- నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సహకారంతో ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ ను ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ సభ్యులు కలిశారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ భగాయత్ లో ఉన్నటువంటి సమస్యలు మంచినీటి సరఫరా,అస్తవ్యస్తమైన రోడ్లు,వీధి దీపాలు,కమ్యూనిటీ హాల్ డెవలప్మెంట్,పార్క్ డెవలప్మెంట్. మల్టిపుల్ జోన్,స్మశాన వాటిక. ఓపెన్ జిమ్,అదేవిధంగా అనేక సమస్యలపై అరవింద్ కుమార్ కు వివరించారు. ఈ సమస్యలను ఎన్నిసార్లు హెచ్ఎండిఏ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవట్లేదని తెలిపారు. కనుక మీరు తక్షణమే ఈ సమస్యలపై దృష్టి పెట్టి త్వరితగతిని సమస్యలను తీర్చాలని అసోసియేషన్ సభ్యులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా అరవింద్ కుమార్ స్పందిస్తూ ఇంతకుముందు ఉన్న హెచ్ఎండిఏ కమిషనర్ చిరంజీవులు ఏవైతే హామీలు ఇచ్చారో వాటన్నిటిని తప్పక నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. రాబోయే 15 రోజులలో అసోసియేషన్ సభ్యులతో కలిసి భగాయత్ లో పర్యటిస్తానని తెలిపారు. ఈలోగా పై సమస్యలన్నిటిని వీలైనంతవరకు తక్షణమే పరిష్కరించాలని హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బి ఎల్ ఎన్ రెడ్డి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోనె అర్జున్ రెడ్డి,సల్ల వీరారెడ్డి,మేకల హనుమంతు రెడ్డి,కన్వీనర్ మేకల మధుసూదన్ రెడ్డి సందీప్ సింగ్,గంధం నాగేశ్వరరావు.తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు సమకూర్చండి

## -ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్



కరీంనగర్, జూన్ 30 (వాయిస్ టుడే): జూలై 1 న జరగనున్న గ్రూప్ 4 పరీక్ష కేంద్రాలలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లను సమకూర్చాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వాణి నికేతన్ పాఠశాలలో ఏర్పాటుచేసిన గ్రూప్ 4 పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్4 పరీక్షలకు హాజరుకానున్న మహిళా అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లను సమకూర్చాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి వచ్చే అభ్యర్థులు లెవరు సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకుండా జాగ్రత్త పడాలని, అభ్యర్థులు లోపలికి ప్రవేశించే ముందు ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని, పాఠశాలలోకి రావడం తిరిగి బయటకు వెళ్లడానికి ఒకే ప్రవేశం ఉండాలని అన్నారు. తరగతి గదులలో లైట్లు, ఫ్యాన్లు, డబల్ డెస్క్ టేబుల్ వంటివి ఖచ్చితంగా ఉండేలా జాగ్రత్తపడాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమరాను ఏర్పాటు చేయాలని, ఫోటో లేకుండా హాల్ టికెట్ వచ్చినట్లయితే 3 పాస్పోర్ట్ పోటోలతో అటెస్టేషన్ చేయించుకొని వచ్చిన వారిని కూడా పరీక్షకు అనుమతించాలని సూచించారు. గ్రూప్ 4 పరీక్ష కు 54019 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, 53361 అభ్యర్థులు తెలుగులో,658 అభ్యర్థులు ఉర్దూలో పరీక్ష రాయనున్నారని, ఇందులో 657 మంది ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ అభ్యర్థులు, 82 మంది స్క్రైబ్ లు ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుదాకర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నవీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా నందిపేట్ మండలం కౌల్పూర్ గ్రామములో పర్యటించిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి. స్థానికంగా ఉన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. గ్రామంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి గ్రామస్తులకు వివరించారు.

# తొలి దశలోనే ఆక్రమ లే అవుట్‌లు, నిర్మాణాలు గుర్తించండి: నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్(వాయిస్ టుడే): 30 జూన్ 2023: తొలి దశలోనే అక్రమ లేఅవుట్ లు,నిర్మాణాలను గుర్తించాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరం లో చేపట్టే ఆక్రమణ లను,అక్రమ నిర్మాణాలను, అక్రమ లే-అవుట్ లను ఆదిలోనే గుర్తించి అరికట్టాలని ఇందుకోసం క్షేత్ర స్థాయి లో చైన్మెన్ లు అట్టి సమాచారాన్ని అధికారులకు అందజేసి అరికట్టేలా చూడాలని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత భవన అనుమతులను సులభతరం చేయడానికి ప్రభుత్వం టి.ఎస్- బిపాస్ అప్లికేషన్ ను తీసుకురావడం జరిగిందని నిబంధనలకు లోబడి ధృవ పత్రాలు సమర్పిస్తే క్షేత్ర స్థాయి లో వాస్తవ పరిశీలన జరిపి అనుమతులు మంజూరు చేయాలని మేయర్.అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న డిప్యూటీ కమిషనర్లు జోనా, శ్రీనివాసరెడ్డి డీసీపీ ప్రకాష్ రెడ్డి, ఏసీపి ఖలీల్,టి.పి.ఓ.లు సుష్మ, బషీర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో స్వచ్ఛత పఖ్వడా...!

పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) జియం కార్యలయంలో భారత కేంద్ర ప్రభుత్వ కోల్ మినిస్ట్రీ వారి ఆదేశానుసారం అన్ని ప్రభుత్వ రంగసంస్థలలో జూన్ 16వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వడా కార్యక్రమం ముగింపు వేడుకలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్జీ-1 జీయం చింతల శ్రీనివాసు మరియు యూనియన్ నాయకులు హాజరయినారు.

ముఖ్య అతిధి జియం మాట్లాడుతూ రామగుండం ఏరియా -1లో అన్ని గనులు డిపార్ట్ మెంట్స్, పాఠశాలలు, సింగరేణి రెసిడెన్సియల్ కాలనీల యందు ఆసుపత్రులలో పరిశుభ్రత పర్యావరణం, కాలుష్య నివారణ కార్యక్రమం నిర్వహించంచడం జరిగినదని తెలిపారు. స్వచ్ఛత గురించి అవగాహకు కల్పించాలని, పరిసరాలలో చెత్త చెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బహిరంగ మలమూత్ర విసర్జనలు చేయరాదని వారు తెలియజేశారు. సంస్థ పరంగా సింగరేణి ప్రభావిత సుందిళ్ళ, ముస్త్యాల, జనగామ గ్రామములో బట్ట సంచులు అందజేయడం జరిగినదని తెలిపారు.




ఈ సందర్భముగా స్వచ్ఛత పఖ్వడ గురించి నిర్వహించిన పరిశుభ్రత- పర్యావరణంపై వ్యాస రచన, డ్రాయింగ్ మరియు వకృత్వ పోటీలలో గెలుపొందిన సింగరేణి హైస్కూల్ సెక్టారు-1 విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. అలాగే సింగరేణి ఏరియ ఆసుపత్రి సఫాయి కర్మచారి ఉద్యోగులకు సముద్రాలు కి, వరలక్ష్మి నీ శాలువాతో సన్మానం చేయడం జరిగినది.

ఈకార్యక్రమంలో టిబిజికెయస్ ఉపాధ్యాక్షులు గంద్రా దామోదర్ రావు, యస్. ఓటు జియం రామ్ మోహన్, డిజియం పర్సనల్ సి. హెచ్ లక్ష్మీనారాయణ, సియంఒఐ అధ్యక్షులు పోనగోటి శ్రీనివాసు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, యూనియన్ నాయకులు ఎఐటియుసి మడ్డి ఎల్లయ్య, హెచ్ యం.యస్ దాము రమేష్, ఐయన్.టియుసి సదానందం, సిఐటియు మేదరి సారయ్య, బియంయస్ యదగిరి సత్తయ్య మరియు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి అధిక సంఖ్యలో అధికారులు, ఉద్యోగులు పాల్గోన్నారు.



## రైతులకు అన్యాయం చేయాలనీ చూస్తే ఉరుకోము: ఇనగాల

**రైతు కుటుంబానికి ఉద్యోగం, 100 గజాల స్థలం వెంటనే మంజూరు చేయాలి**

**భూములు ఇచ్చింది దాసి పని చేయడానికి కాదు**

**రైతులను మోసం చేయాలనీ చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు**

పరకాల(వాయిస్ టుడే)నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ఇండ్రస్ట్రియాల్ జోనల్ ఆఫీస్ వరంగల్ జడ్.యం. గారిని కలసి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ నందు భూమి కోల్పోయిన రైతులకు ఇంతవరకు 100 గజాల స్థలంతో పాటు ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి కొన్ని సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు అన్యాయం చేసుకుంటూ కాలం గడుపుతున్నారు,రైతులకు నష్టపరిహారం అదంక ఇబ్బందులు పడుతున్నారు. భూమి కోల్పోయిన రైతులకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి.ఇంటికో ఉద్యోగం ఇవ్వాలి అది కూడా లెబర్ ఆక్ట్ కి అనుగుణంగా పనిచేయించుకోవాలి.లెబర్ ఆక్ట్ కి విరుధంగా పని చేయిస్తే సహించేది లేదు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కటై ఎలాంటి అనుభవం లేని యంగ్ వన్ షల్ కంపెనీ కి 300 ఎకరాలు పది లక్షలా రూపాయలకే ఎకరం ఇచ్చి అంతకు ముందు గణేష్ కో ప్రైవేట్ కంపెనీ కి 43 లక్షల అమ్మి రైతుల భూములతో వ్యాపారాలు చేస్తున్న కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు కమిషన్ల కోసం అనుభవం లేని కంపెనీలకు ధారాదత్తం గా ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమనిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తున్న కంపెనీల పై చర్యలు తీసుకోవాలి.ఈ పొల్యూషన్ ద్వారా చుట్టూ పక్కల రైతులకు పంట నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ పర్యవర్ణని కాపాడుకునే బాధ్యత మన పైన ఉంది కాబట్టి టెక్స్టైల్ పార్క్ లో పర్యావరణ కాపాడాలని పొల్యూషన్ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. టెక్స్టైల్ పార్క్ లో రైతులకు ఇచ్చే 100 గజాల స్థలం గోల్మాల్ చేయాలనీ కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు అలాంటి ప్రయత్నలతో రైతులకు అన్యాయం చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదు అని తెలిపారు. పాలుసార్లు రైతుల పక్షాన %=× ఖఫ్% 2005 చట్టా ప్రకారం పిర్యాదు చేయగా సరైన సమాచారం ఇవ్వకుండా,ప్రభుత్వ అధికారులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు వారధి గా ఉండాలిగాని ప్రభుత్వ తొత్తులుగా ఉండకూడదు అని ధ్వజమెత్తారు.అధికారం లో ఉన్న లేకున్నా అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం ప్రజల సంతోషం కోసం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేద ప్రజల పక్షాన ఉంటాడని గుర్తుచేశారు.పేదప్రజలకు, రైతులకు అన్యాయం చేయాలనీ ఎవరు తలచిన వారి వ్యతిరేకంగా ప్రజలకు రైతులకు అండ గా పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ఎంపీటీసీలు,సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 22 ఏళ్ల సుదీర్ఘ కల సాకారం

**ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీల్లో ఇళ్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సుగమం**

**జీవో తీసుకొచ్చిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని లేబర్ కాలనీలో గల ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీ వాసుల్లో ఆనందం వెల్లివిరిసింది.. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రయత్నం ఫలించింది. ఎట్టకేలకు 22 ఏళ్ల కల సాకారమైంది. కాలనీల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు ఎమ్మెల్యే మార్గం సుగమం చేశారు. దీంతో కాలనీవాసుల్లో సంతోషానికి అవధుల్లేకుండాపోయాయి. బాణ సంచా కాల్చి సంబరాల్లో మునిగారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ కు వచ్చి ఆయనకు శాలువా కప్పి స్వీట్లు తినిపించి కృతజ్ఞతల చాటుకున్నారు.

**ఇది 22 ఏళ్ల నిరీక్షణ..**

గతంలో ఆజాంజాహి మిల్లు ఉన్నప్పుడు అందులో పని చేసిన కార్మికుల కోసం ప్రస్తుత 18వ డివిజన్ లోని ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీలో స్థలం కేటాయించారు. ఆజాంజాహీ మిల్లు మూతపడే సమయానికి కార్మికుల పేర ఆ భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. వారికి కేటాయించిన భూమికి సంబంధించిన ఫైలు కమిషనర్ వద్దే ఉండిపోయింది. గత 22 ఏళ్లుగా ఆ కార్మికులు ఎంతో మంది ఎమ్మెల్యేలు, అధికారుల చుట్టూ తిరిగినా వారికి న్యాయం జరగలేదు. ఇక తమ ఆశలు నెరవేరవని భావిస్తున్న తరుణంలో కాలనీవాసుల కలలకు ఎమ్మెల్యే నరందర్ జీవం పోశారు. వారి సమస్యను తన సమస్యగా భావించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం జీవో తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ సమస్యను ఎమ్మెల్యే నేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించాల్సిందిగా అభ్యర్థించారు. దీంతో ఎమ్మెల్యే ప్రయత్నం సఫలీకృతమైంది. ఈ సందర్భంగా ఎస్ఆర్టీ, టీఆర్టీ కాలనీ పెద్దలు, ప్రజలు స్థానిక కార్పొరేటర్, నాయకులు శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను కలిసి పుష్పగుచ్చాలు అందించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎంతో మంది నాయకులు మాటలు చెప్పారు కానీ.. మా గోడును ఎవరూ తీర్చలేదని, కానీ ఎమ్మెల్యే నరేందర్ తమ బాధను అర్థం చేసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ నేతృత్వంలో తమ కాలనీల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను సుగమం చేసినందుకు ఎమ్మెల్యేకు రుణపడి ఖఉంటామని కాలనీవాసులు తెలిపారు.

# రాబోవు ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్



వరంగల్: రానున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు పోలీసు అధికారులు సన్నద్ధం కావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. నెలవారి నేర సమీక్షా భాగంగా శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ కమిషనరేట్ పోలీసు అధికారులతో కాజీపేటలోని నిట్ సమావేశ ప్రాంగణంలో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసారు. డిసిపిలు, అదనపు డిసిపిలు, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా ఆదివారం నిర్వహింబడే గ్రూప్ 4 పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను . తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు, పరీక్షలు నిర్వహించబడే కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్రైమ్స్ డిసిపి మురళీధరు అడిగి తెలుసుకోవడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో పరీక్షా కేంద్రాల వద్ద తగురీతిలో భద్రత ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని, గత అనుభవాలను దృష్టిలో పరీక్షకు హజరయ్యే అభ్యర్థులను క్షుణ్ణంగా తనీఖీలు నిర్వహించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం రానున్న ఎన్నికలపై పోలీస్ కమిషనర్ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడిన వారితో పాటు గతంలో ఎన్నిక సందర్భంగా నేరాలకు పాల్పడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని, డబ్బు, మద్యం, గంజాయి రవాణాతో పాటు బెల్ట్ షాపులపై అధికారులు నజర్ పెట్టాలని, స్టేషన్ పరిధిలో గతం నేరాలకు పాల్పడిన లేదా చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడిన వ్యక్తుల సమచారం సేకరించాలని, ఆకస్మికంగా వాహనతనీఖీలు చేపట్టాలని పోలీస్ అధికారులకు తెలిపారు. సాధారణ పోలీస్ విధులపై పోలీస్ కమిషనర్ అధికారులతో ప్రస్తావిస్తూ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, నైపుణ్యంతో కూడి దర్యాప్తు కొనసాగించాలని, ముఖ్యంగా కీలకమైన కేసుల్లో సాక్షుల వాంగ్యులాన్ని వీడియో రికార్డు చేయాల్సిన అవసరం వుందని, నేరస్తులకు శిక్ష పడేందుకు దర్యాప్తు అధికారులు ఖచ్చితమైన సాక్ష్యాధారాలను అందజేయాలని తెలిపారు. అలాగే అనుమానస్పద మృతికి సంబంధించిన కేసుల్లో దర్యాప్తు అధికారులు అప్రమత్తం వ్యవహరిస్తు లోటుగా దర్యాప్తుగా చేయాలని, విధుల్లో భాగంగా అధికారులు సవాళ్ళను స్వీకరిస్తూ ఒత్తిళ్ళను అధిగమిస్తు విధులు నిర్వహించి నిరుపేద వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో క్రైమ్స్ డిసిపి మురళీధర్, ఈస్ట్, వెస్ట్ జోన్ డిసిపిలు కరుణాకర్, సీతారాం, ట్రైనీ ఐపిఎస్ అంకిత్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు హాజరయినారు.

**పోలీస్ కమిషనరేట్ పాట వాహన విడిభాగాల వేలం**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ మోటార్ ట్రాన్స్పోర్ట్లో పాత వాహనాలకు సంబంధించిన మరమ్మత్తులు చేసిన వాహన విడిభాగలు, టైర్లు, బ్యాటరీలను రేపు అనగా జులై ఒకటవ తేదిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని మోటార్ విభాగం ప్రాంగణంలో ఉదయం పది గంటలకు వేలం నిర్వహించబడును. ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థలు ఈ వేలంగా పాల్గోన్నగలరు...




## కెసిఆర్ రాకతో బిజెపి నాయకుల అరెస్ట్..!

పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) గోదావరిఖని. తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కరీంనగర్ నుండి బయలుదేరి అసిఫాబాద్ జిల్లాకు వెళు_తున్న సందర్భంగా అదేవిధంగా రామగుండం శాసనసభ్యులు ఐటీ పార్కు పేరుతో సరదాల కోసం అమెరికా పర్యటన వెళ్లడం జరిగింది. అలాంటి తరుణంలో గోదావరిఖనిలోని వన్ టౌన్ పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టుల పేరుతో భారతీయ జనతా పార్టీ నాయకులను మరియు వివిధ ప్రతిపక్షాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటు. అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలు వృధా చేస్తూ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ పర్యటనలు కొనసాగిస్తున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కు త్వరలోనే రామగుండం నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరిస్తున్నా నిజంగా మీరు తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారిస్తామనుకుంటే ఇప్పటికైనా ఇలాంటి పర్యటనలు మానుకోవాలని అంటే 100. కారులతో పర్యటనలు మానుకోవాలని భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్ జిల్లా నాయకులు జక్కుల నరహరి భాషబోయిన వాసు అందె రాజ్ కుమార్. బుంగ మహేష్ చక్రవర్తి డిమాండ్ చేస్తున్నాము.



## ఇంటింటికి మోడీ స్టిక్కర్ కల పత్రాలు!

గోదావరిఖని: తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మరియు బిజెపి మాజి ఎమ్మెల్యే, మాజి టిఎస్ ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ ఆదేశాల మేరకు మేర బూత్ మేర మజ్ బూత్ లో భాగంగా రాష్ట్ర బిజెపి విస్తరక్. రామగుండం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో సాయంత్రం లక్ష్మీనగర్ లో వ్యాపార కూడలిలో షాప్ షాప్ కు ఇంటింటికి ప్రచారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్యక్రమం బిజెపి రాష్ట్ర నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ హాజరై ప్రతి ఒక్క షాప్ కి వెళ్లి మన ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల పాలనలో చేసిన కార్యక్రమాల కరపత్రాలను వారికి అందచేసి, ఇంటింటికి మోడీగారి స్టిక్కర్ అతికిస్తూ వారిచేత మిస్డ్ కాల్ చేపియ్యడం జరిగింది ఈకార్యక్రమంలో. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రామచందర్. రాపోలు కుసుమాకుమారి. దుబాసి లలిత మల్లేష్. మంచుకట్ల బిక్షపతి మాతంగి రేణుక జక్కులను నరహరి. మామిడి రాజేష్. సాగినికి కిషన్ రావు. జూపూడి అమరేశ్వర రావు. జనగామ రాయలింగుం. సంపంగి శ్రీను. మామిడి వీరేశం. భాష బోయిన వాసు. అందే రాజ్ కుమార్. గాండ్ల స్వరూప ఈదునూరి చిరంజీవీ. తోకల అనురాగ్. కొమ్ము శ్రీనివాస్. ఎయిర్టెల్ సునీల్. సురేందర్ పటేల్. ఐత సురేష్ పటేల్. అంబోజి రాంబాబు బుంగ మహేష్. బచ్చుల రాజేందర్. ఓదెల రాజమౌళి. కిషోర్ పటేల్. అజయ్. శివరాం. సాయి లత. తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జులై 8న వరంగల్ కు ప్రధాని మోదీ: ప్రేమేందర్ రెడ్డి

హనుమకొండ(వాయిస్ టుడే) హన్మకొండలో BJP నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు హాజరైన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జులై 8న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వరంగల్ జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. కాజీపేట ఫ్యాక్టరీ ఓవరాలింగ్కు శంకుస్థాపన చేయనున్నారని ప్రేమేందర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆర్ట్స్ సైన్స్ కాలేజీలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు.



వరంగల్ (వాయిస్ టుడే)వరంగల్ లోని కాజీపేట రైల్వే కోస్ట్ ఫ్యాక్టరీ శంకుస్థాపన, టెక్స్టైల్ పార్క్ శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఓ సిటీలోని అజంజాహి మిల్స్ గ్రౌండ్ ను బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పర్యావేక్షించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ వన్నాల శ్రీరాములు, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, బిజెపి నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్,మురళీధర్ గౌడ్, రత్నం సతీష్ షా, పొట్టి శ్రీనివాస్ గుప్తా,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, కాసు శిల్ప, మార్టిన్ లూథర్, మంద శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# జులై 3న వేలాదిగా కలెక్టరేట్‌కు తరలిరండి

## ములకలపల్లి రాములు పిలుపు



కోదాడ/నడిగూడెం, జూన్ 30(వాయిస్ టుడే న్యూస్) ఇంటి స్థలాలకు పట్టా హక్కులు. డబుల్ బెడ్ రూమ్. గృహ లక్ష్మీ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే కలెక్టరేట్ ముట్టడికి వేలాదిక కదిలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాల అందించాలని డిమాండ్ చేశారు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది పేదలు ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మాణం చేసుకున్నారని వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకంలో రాజకీయ జోక్యం ఉండకూడదని అర్హత కలిగిన పేదలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న నేటికీ అమలుకు నోసుకోలేదని వి మర్శించారు. డబల్ బెడ్ రూమ్ పంపిణీలో అవకతవకలు జరుగుతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు సంక్షేమ పథకాల పేరుతో అధికారులకు వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అట్టి పథకాలను తుంగలో తొక్కి కొత్త పథకాల పేరుతో పేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఒంటె పెదవుకు నక్క ఆశపడ్డట్టు పథకాల కోసం పేదలు ఎదురుచూస్తున్నారని నేటికీ అమలుకు నోచుకోవడం లేదని వారు విమర్శించారు. జులై 3న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ముట్టడిలో వేలాదిగా ప్రజలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య జిల్లా కమిటీ సభ్యులు అరే రామ కృష్ణారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నెమ్మాది సురేష్ ఇంటి స్థలాల పోరాట కమిటీ నాయకులు నెమ్మది మేరీ. మేడి చిట్టెమ్మ పులి సుజాత. కందుకూరి ప్రమీల.. నెమ్మాది వెంకటమ్మ, పులి రాణి ,పోలంపల్లి సాయమ్మ ,చేకూరి ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు..

# రైతుల బ్యాంకు లావాదేవీలను నిలుపుదల చేయడం తగదు

### డివైఎఫ్ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్



కోదాడ/నడిగూడెం: జూన్ 30(వాయిస్ టుడే): రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు ,రైతుల బ్యాంకు లావాదేవీలను నిలుపుదల చేయడం మూలంగా ,రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతుందని, ప్రభుత్వం తక్షణమే రైతుల లావాదేవీలను యధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతు సంఘం నాయకులు ఆంజనేయులు, డివైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) జిల్లా అధ్యక్షులు కాసానికిషోర్ డిమాండ్ చేశారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతుల రుణమాఫీని చేస్తామని అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు అవుతున్న నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకులు రైతులు వివిధ అవసరాల కోసం దాచుకున్న డబ్బులను అలాగే ఇటీవల ,రైతుల పెట్టుబడి సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు డబ్బు లు ,బ్యాంకుల్లో జమ అయ్యిందని కానీ రైతులు రైతుబంధు డబ్బులను తీసుకోవడానికి బ్యాంకుల దగ్గరికి వెళితే రుణమాఫీ అయితేనే బ్యాంకులు లావాదేవీలను కొనసాగిస్తామని లేకుంటే అప్పటివరకు నిలిపివేయడం జరుగుతుందని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, దీని మూలంగా రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది రైతులు పిల్లల పెళ్లిళ్ల కోసం, వైద్య సహాయం కోసం, విద్య కోసం తదితర అవసరాల నిమిత్తం బ్యాంకులలో డబ్బులను దాచుకున్నారని రుణమాఫీ కాలేదనే పేరుతో బ్యాంకులు రైతాంగం దాచుకున్న డబ్బులు ఇవ్వడం లేదన్నారు. మరోపక్క రైతాంగం పెట్టుబడి కోసం ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు డబ్బులను తీసుకొని వ్యవసాయానికి కావలసిన ఎరువులు ,విత్తనాలు, పురుగుల మందులు కొనుక్కోవాలంటే బ్యాంకులో జమ అయిన నగదు రాకపోవడంతో వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకునే దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బ్యాంకు అధికారులతో చర్చించి బ్యాంకు లావాదేవీ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రైతుల రుణమాఫీని వెంటనే అమలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# పెంచిన ఫీజులు తగ్గించాలి

### బహుజన్ సమాజ్ పార్టీ

హుజూర్‌నగర్ జూన్ 30 (వాయిస్ టుడే):హుజుర్ నగర్ పట్టణ కేంద్రం రహదారి బంగ్లా నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ మొదలైన నాటి నుండి ప్రైవేటు స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు గుదిబండ గా తయారైందని ఆయన విమర్శించారు. తల్లిదండ్రులకు రకరకాల ఫీజుల పేరిట వసూలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్ని చట్టాలున్నా ప్రైవేటు విద్యను ప్రభుత్వాలు గాలికొదిలేస్తున్నాయి. తాజాగా 20-50 శాతం ఫీజులు పెంచి జబర్దస్తుగా వసూలు చేస్తున్నా అడిగే నాథుడు లేడు. తెలంగాణాలో ఫీజుల నియంత్రణ కోసం 2017 లో ప్రో. తిరుపతిరావు అధ్యక్షతన వేసిన కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందినా ఇప్పటికీ అది రహస్యంగానే ఉంది. ప్రతి పాఠశాలలో విధిగా ఫీజుల నియంత్రణ కమిటీ వేసి అందులో ఐదుగురు పేరెంట్స్‌ని సభ్యులుగా నియమించాల్సి ఉంది. ఇదేదీ కార్యరూపం కాకుండానే యథావిధిగా ప్రైవేటు విద్యను నిలువు దోపిడీ చేస్తుంటే ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు. ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పేరిట రకరకాల పథకాలు వేస్తున్న సర్కారు ఈ ప్రయివేటు స్కూళ్ల దోపిడీని,అరి కట్టలేకపోతుందని ఎద్దేవా చేశారు. పెంచిన ఫీజులు తగ్గించకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఎన్ని ఉద్యమాలకైనా సిద్ధం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జి కొండమిది నర్సింహా రావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నందిగామ గోవింద్, ఉపాధ్యక్షులు జీలకర్ర రామస్వామి, మండల కన్వీనర్ మెరుగు మట్టపల్లి, అమరావరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు



# పొంగిలేటిని కలిసిన వాకిటి శ్రీహరి

మక్తల్ జూన్ 30 (వాయిస్ టుడే): నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడికి శ్రీహరి పార్టీలో చేరబోతున్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై పొంగులేటితో చర్చించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పల్లూరు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు

హుజూర్‌నగర్ జూన్ 30 (వాయిస్ టుడే):జులై 3న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు ప్రజలను కోరారు. హుజూర్నగర్ పట్టణంలో గత పది సంవత్సరాల క్రితమే సుమారు 100 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 2000 కుటుంబాలకు సరిపడా గృహాలు నిర్మాణం చేసి అసంపూర్తిగా వదిలిపెట్టినటువంటి ప్రభుత్వం టిఆర్ఎస్ కాంగ్రెసు వారు రాజకీయ దోబూసులాడుకుంటూ ఇండ్లు లేనటువంటి పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు మేళ్లచెరువు లో గత పది సంవత్సరాల క్రితమే 23 ఎకరాలలో పేద ప్రజలకు చిన్నచిన్న గదులు నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న వారికి నేటికీ వరకు ప్రభుత్వం వారు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వకుండా డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయకుండా ఊర్లో నుండి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డు వసతులు చేయకుండా పిల్లలకి స్కూలు వైద్యశాల లాంటి వసతులు ఏర్పాటు చేయకుండా అక్కడ ఉన్నటువంటి పేదలను ప్రభుత్వం వారు పట్టించుకోవటం లేదని వారు అన్నారు హుజూర్నగర్ మండల రూరల్ గ్రామాలలో బూరుగడ్డ సీతారాంపురం గ్రామాలలో అసంపూర్తిగా నిర్మించి ఉన్నటువంటి డబల్ బెడ్ రూమ్ లను పూర్తి చేసి అర్హులైనటువంటి పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ లో ఇవ్వాలని వారు అన్నారు గృహ లక్ష్మీ పథకం కింద మూడు లక్షల కాకుండా ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని అదేవిధంగా స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి దుర్గి బ్రహ్మం వట్టెపు సైదులు మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీలం శ్రీను టౌన్ కార్యదర్శి వర్గా నాయకులు తుమ్మకొమ్మ యోనా జక్కుల వెంకటేశ్వర్లు నర్సింగ్ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా బాలుడు మృతి



హుజూర్ నగర్ జూన్ 30 (వాయిస్ టుడే): ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని వేపల సింగారం గ్రామంలో జరిగిందని పట్టణ ఎస్సై కె. వెంకటరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం వేపలసింగారం గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా శుక్రవారం ఉదయం 07.30 గంటల సమయంలో పొలం దున్నుటకు తన యెక్క టిఎస్ 05 ఇసి 9719 నెంబర్ గల ట్రాక్టర్ పై తన కుటుంబ సభ్యులు భార్య ఆమిన, తండ్రి హుస్సేన్, పెద్ద కుమారుడు అంజద్, చిన్న కుమారుడు తన్విర్ లను ఎక్కించుకుని వెళ్తుండగా మార్గం మధ్యలో సోము సోమిరెడ్డి పొలం వద్దకు వెళ్ళగానే సడన్‌గా ట్రాక్టర్ అదుపు తప్పి ప్రక్కనే వున్నా పొలంలోకి దూసుకెళ్లి బోల్తా పడగా, నాగుల్ మీరా పెద్ద కుమారుడు షేక్ అంజద్, వయసు 7 సం.రాలు అక్కడికక్కడే మరణించాడు. నాగుల్ మీరాకు, అతని భార్య ఆమిన, తండ్రి హుస్సేన్ కు బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు మృతుని బాబాయ్ షేక్. ఫరీద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




# రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

మునగాల 29 జూన్ 2023 (వాయిస్ టుడే) ప్రతినిధి : అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎం ఎస్) ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై మండల తాహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాహసీల్దార్ జవహార్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, రుణాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి లక్షలోపు రుణాలను వాటికి అయినటువంటి వడ్డీని కూడా ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని, తిరిగి రైతాంగానికి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. సన్నా చిన్నకారు రైతాంగానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించాలని, సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం పంటల ధరలపై కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రకారం మద్దతు ధరలను ప్రకటించాలని తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోటు లక్మయ్య, ఉదయగిరి, డి రవి, అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ నాయకులు ధరావత్ సైదా, తమ్మిశెట్టి వెంకన్న, మల్లారెడ్డి, మద్దెలవెంకన్న, అనంత రామయ్య, మద్దెల ప్రతాప్, లచ్చి నర్సు, పొన్నం బ్రహ్మం, గడ్డం సైదులు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళా మృతదేహం

వరంగల్ (వాయిస్ టుడే) గుర్తుతెలియని మహిళా మృతదేహం అనుమానాస్పద స్థితిలో శుక్రవారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పక్కన పడి ఉంది ఓ వాహనదారుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మహిళ మృతి పట్ల ఆరా తీశారు గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు వరంగల్ మమ్నూర్ సిఐ క్రాంతి కుమార్ తెలియజేశారు.




# అల్పాహారం పంపిణీ

కోదాడ ,జూన్ 30(వాయిస్ టుడే): వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పుట్టిన రోజు జరుపుకుంటున్న వాసవి కపుల్స్ క్లబ్ ఉప కోశాధికారి గెల్లా లక్ష్మీనారాయణ కృష్ణకుమారి ల కుమారుడు జగదీష్ కు ముందుగా జన్మ దిన శు భాకాంక్షలు. ఈ సందర్భంగా కోదాడ లోని శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల కేంద్రం లో విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షులు ఉప్పల వంచు అశోక్ కుమార్ నాగ జ్యోతి ,కోశాధికారి శ్రీరంగం లక్ష్మణ్ లక్ష్మి భవాని,ఉప కోశాధికారి గెల్లా లక్ష్మి నారాయణ,కృష్ణ కుమారి మరియు రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, వాసవి క్లబ్ సెక్రెటరీ సేకు శ్రీనివాస రావు విద్యార్థులు,వికలాంగుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా యస్ యస్ రావు మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా ఇలాంటి పేద విద్యార్థులకు అల్పాహారం అందించటం అభినందనీయం అని వాసవి మాత అమ్మవారి ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లపుడూ ఉంటాయని అన్నారు.



# పగడాల ఉపేందర్ అకాల మరణం పార్టీకి తీరని లోటు

కోదాడ, జూన్ 30 (వాయిస్ టుడే న్యూస్) కోదాడ మున్సిపాలిటీలోని తమ్మరబండ పాలెం గ్రామంలో సిపిఐ పార్టీ సభ్యుడు ఏఐటీయూసీ నాయకులు పగడాల ఉపేందర్ ఆకస్మిక మరణం పార్టీకి కార్మిక వర్గానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర నాయకులు మేకల శ్రీనివాసరావు అన్నారు. ఉపేందర్ పార్థివ దేహం పై అరుణ పతాకాన్ని కప్పు పూల మాల వేసి శ్రద్ధాంజలి కట్టించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన ఉపేందర్ డ్రైవర్ గా పార్టీ సభ్యుడుగా కార్మిక లోకానికి ఎనలేని సేవలందించినటువంటి ఉపేందర్ మరణం బాధాకరమని వారి ఆశయ సాధనకు నేటి తరం కమ్యూనిస్టులు వారిని ఆదర్శంగా తీసుకుని బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కోదాడ రూరల్ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, నమ్మాలి యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ మిల్లు డ్రైవర్ ప్రాంతీయ కార్యదర్శి జీవి రాజు కోదాడ పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ గొట్టముక్కల కోటి నారాయణ ,తమ్మర బండ పాలెం శాఖ కార్యదర్శి మాతంగి ప్రసాద్ ,కార్మిక నాయకులు రాంబాబు, ఉపేందర్ ,నాగరాజు ,శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# కారు - ఆటో ఢీకొని ఒకరు మృతి



మునగాల జూన్ 30(వాయిస్ టుడే ) మునగాల మండలం ఆకుపాముల గ్రామ శివారులో మునగాల వైపు నుండి కోదాడకు వస్తున్న ఆటోను హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న కారు వెనుక నుండి ఢీకొట్టడం జరిగింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గాయాలయ్యాయి. అదే ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ ముంజల రామకృష్ణ భార్య ఉమారాణి (30) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం కోదాడ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# హంగులు ఆర్భాటాలు విదేశీ పర్యటనలు సరే డబుల్ బెడ్రూం ఇండ్లు పూర్తి ఎప్పుడు

**మానేర్ రివర్ ఫ్రంట్ గొప్ప కాదు మానేర్ డ్యాం కట్టింది కాంగ్రెస్**

**మానేర్ రివర్ ఫ్రంట్ పనుల పేరుమీద మానేర్ డ్యాంల మట్టి మాఫియా నడుస్తుంది**




కరీంనగర్, జూన్ :30( వాయిస్ టుడే): గతంలో గుజరాత్ లోని సబర్మతి రివర్ ఫ్రంట్ చూసి రావడానికి లక్షల రూపాయలు ఖర్చు చేసి మానేర్ రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభించిన మొదట్లోనే చెక్ డ్యాంలు కొట్టుకపోయిన ఘనత మంత్రి గంగుల కమలాకర్ కే దక్కిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హంగులు ఆర్భాటాలు లేజర్ షోలు క్రాకర్ షోలు లైటింగ్ ట్రూప్ లు విదేశీ పర్యటనలు వీటన్నిటికీ కోట్లల్లో ఖర్చు చేయచ్చుకానీ చింతకుంటలో నిలిచిపోయిన డబుల్ బెడ్రూం ఫ్లాట్లకు నాలుగుకోట్లు దొరుకుత లేవా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఇళ్లులేని నిరుపేదలు కొన్ని వేల మంది డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఎదురు చూస్తుంటే పట్టింపు లేని మంత్రి అద్భుతాలు సృష్టిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని అన్నారు. గత పాలకులకు మానేర్ రివర్ ఫ్రంట్ కట్టాలని ఆలోచన కూడా రాలేదనడం విడ్డూరంగా ఉందని మానేర్ డ్యాం కట్టింది ఎవరో తెలుసుకొమ్మని ఎద్దేవా చేసారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనుల పేరు మీద డ్యాంలో అక్రమంగా గత రెండు నెలలుగా మట్టి మాఫియా మట్టి అమ్ముకుంటున్నారని మాఫియా అంతా మంత్రి అనుచరులే అని నరేందర్ రెడ్డి అన్నారు.పర్యాటక కేంద్రంగా మార్చుతున్నామని పదే పదే చెప్పే మంత్రి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే ఆలోచన చేయడం లేదని నరేందర్ రెడ్డి అన్నారు. ఇంతవరకు రైతులకు పంటనష్టపరిహారం చెల్లించలేదని లోతట్టు ప్రాంతాలు,శివారు కాలనీలు,అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని వాటన్నిటినీ వదిలేసి అద్భుతం బ్రహ్మాండం అని ఊదర కొడుతున్నారని నరేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి చుట్టూ స్ట్రీట్ వెండర్స్ కు కేటాయించాల్సిన షాపులను కూడా లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని సాండ్,మైన్, వైన్, సాయిల్ దేనిని వదిలి పెడుతలేరని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కుర్ర పోచయ్య, దన్న సింగ్,బాలబద్రి శంకర్,ఎం డిచాంద్, పొరండ్ల రమేష్,ముక్క భాస్కర్,తమ్మడి ఎర్రా,షేక్ షెహెన్షా,షబానా మహమ్మద్,ఊరడి లత,మామిడి సత్యనారాయణ రెడ్డి,జిలకర రమేష్, కీర్తి కుమార్,ఎండి భారీ, సోహేల్,నదీమ్,హనీఫ్,అజ్మత్ పాల్గొన్నారు.




మానేరు రివర్ ఫ్రంట్ అభివృద్ధిలో భాగంగా దక్షిణ కొరియా వెళ్లిన తెలంగాణ మంత్రులు మరియు అధికారులకు బృందానికి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న విదేశీ వ్యవహారాలఇంచార్జి

## శ్రీ షిరిడి సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు వితరణ




చేవెళ్ల..జూన్ 30 వాయిస్ టుడే, విద్యార్థులు కష్టపడి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను నేర్చుకుని చదువుకున్నప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటారని శిరిడి సాయి సేవాదళ్ వ్యవస్థాపకులు కాళ్ల రత్నాజీరావు అన్నారు. పాఠశాలలలో చదువుకునే పేద విద్యార్థులకు శ్రీ షిరిడి సాయి సేవా దల్ ఆధ్వర్యంలో శంకర్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అయ్యప్ప రెడ్డి గూడ, ప్రాథమిక పాఠశాల, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాల, కొండకల్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 25వేల రూపాయల విలువచేసే 1000 నోటు పుస్తకాలు , పెన్నులను ఆయన సామాజిక కార్యకర్త ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ తో కలిసి విద్యార్థులకు అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదువుకునే చాలామంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో పుస్తకాలు కొనే పరిస్థితి లేదని, వారికోసం వీటిని అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో బాధ్యతతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను ఎప్పటికప్పుడు చక్కగా చదువుకొని గురువుల పట్ల పెద్దలపట్ల గౌరవంతో మెలుగుతూ మంచి విలువలతో కొన్న విద్యను నేర్చుకుంటే మీ కలలు సహకారం చేసుకోగలరని తెలిపారు.



## తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిన కేసీఆర్

**మాజీమంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్..**

కామారెడ్డి జిల్లా,జూన్ 30(వాయిస్ టుడే ప్రతినిధి): ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కాలేజ్ కి రాజగోపాల్ గారు ఎనలేని సేవలు అందించారు. కాలేజీ అభివృద్ధి కోసం నేను మంత్రిగా ఉన్నప్పుడు నా వద్దకు కాలేజీ సమస్యలు తీసుకొని వచ్చి ఎన్నో సమస్యలు తన ఇంటి సమస్యల వలె తిరిగి పట్టుదలతోపరిష్కరించుకునే వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎంతోకొట్లాడి తీసుకువచ్చిన ఈ డైరీ టెక్నాలజీ కాలేజీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఎంతో అభివృద్ధి చెందు తుందని భావించాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యావ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఈరోజు దక్షిణ భారత దేశంలో మన కామారెడ్డిలోని డైరీ టెక్నాలజీ కాలేజీ చివరి స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు దేశంలోనే మొదటి రెండవ స్థానాల్లో నిలిచేవి బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ఏ ఒక్క విశ్వవిద్యాలయం కూడా ఆ జాబితాలో లేకుండా చేశారు. కేజీ టు పీజీ అన్నారు దాన్ని మరిచారు. నిరుద్యోగ భృతి అందివ్వకుండా నిరుద్యోగులను ఇబ్బంది పెట్టారు వారి ఆత్మహత్యలకు కారకులయ్యారు. ఇప్పుడున్న కళాశాలలో మరియు విద్యాలయాలలో ఎక్కడ చూసినా అధ్యాపకుల కొరత వుంది . కొత్తగా ఉద్యోగాలు భర్తీ చేయరు సమస్య తీర్చరు దీనికి ముఖ్య కారణం ప్రైవేట్ స్కూళ్లతో కళాశాలలతో ప్రభుత్వం చేసుకున్న చీకటి ఒప్పందమే ఎన్నికల ముందు ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తారు ఎంట్రన్స్ పరీక్ష లు పెడతారు దానీ ప్రశ్న పత్రాలను లీక్ చేస్తారు నిరోద్యోగుల సమస్యను మూలకు పడేస్తారు. కాలేజీలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ సమయానికి ఇవ్వరు స్కాలర్షిప్ దొరకదు. మెస్ ఛార్జీలు సమయానికి రావు మిస్ ఛార్జ్ లు పెంచరు . గురుకులాల్లో నాసిరకం భోజనం అందిస్తారు విద్యార్థులను అనారోగ్య పాలు చేస్తారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే దయచేసి విద్యార్థులారా అధ్యాపకులారా మేలుకోండి కాంగ్రెస్ ని గెలిపించే బాధ్యత మీరే తీసుకోండి.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఆరు నెలల లోపు కామారెడ్డి బీటెక్ డెయిరీ టెక్నాలజీలో పీజీ కోర్స్ తీసుకువచ్చి డైరీ పిజి కాలేజీ గా మారుస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి చంద్రకాంత్ రెడ్డి లక్ష్మారెడ్డి భీమిరెడ్డి బాగా రెడ్డి గోనె శ్రీనివాస్ పంపరి లక్ష్మణ్ విద్యార్థి నాయకులు చంద్రశేఖర్ (చందు) ఐరేని సందీప్ . వడ్ల సురేష్. ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలతో రాజకీయంగా ఎదుగలేవు

**జగిత్యాల రాజకీయ వాతావరణాన్ని పాడుచేయకు**

**నీకు రాజకీయ భిక్ష పెట్టింది బీఆర్ఎస్సే**

**నీకు ఓ నిక్ నేముతో మేము ప్రచారం చేయగలం**

**బోగ శ్రావణికి హితబోధ చేసిన డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్**




జగిత్యాల జిల్లా ప్రతినిధి(జూన్ 30:,23)వాయిస్ టుడే:రాజకీయాల్లోకి కొత్తగా అడుగుపెట్టిన బిజెపి నాయకురాలు శ్రావణి దశాబ్దాల జగిత్యాల రాజకీయ వాతావరణాన్ని వ్యక్తిగత దూషణలతో మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఈ పద్ధతి మార్చుకోవాలని జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ హితబోధ చేశారు. శుక్రవారం నాడు జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇటీవలె ఎమ్మెల్యే సంజయ్ పై బిజెపి నాయకురాలు బోగ శ్రావణి చేసిన ఆరోపణలపై బీఆర్ ఎస్ నాయకులు కౌంటర్ ఎటాక్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల రాజకీయ పరిసరాలు గత ముప్పది ఏండ్లకు పైగా గౌరవప్రదముగా ఉన్నాయన్నారు. కానీ ఇటీవలి కాలంలో బిజెపి నాయకుల మూలంగా ప్రజలకు జరగాల్సిన మేలుకంటే వ్యక్తిగత ఆరోపణలతో రాజకీయ వాతావరణం కలుషిత మవుతోందన్నారు. ఇందులోనూ బిజెపి నాయకురాలు బోగ శ్రావణి కేవలం డాక్టర్ సంజయ్ కుమార్ నే టార్గెట్ చేస్తూ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందన్నారు. ఇది సరియైన పద్ధతి కాదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రాజేశం గౌడ్, రమణ వంటి సీనియర్ నాయకులు ఏనాడు వ్యక్తిగత దూషణలు దిగలేదని ఇప్పుడు ఇదో అలవాటుగా మారిందని చంద్రశేఖర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో అధికారపార్టీ తప్పిదాలను నిర్మాణాత్మక రీతిలో విమర్శలు చేయాలని అవి కూడా సద్విమర్శలుగా ఉండాలన్నారు. నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తెచ్చిన దరిద్రపు వ్యక్తిగత దూషణల అలవాటు ఇప్పుడు శ్రావణి అమలుచేస్తోందని ప్రతివిషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. పులకేసి అంటూ ఆరోపిస్తున్న శ్రావణి కి మెమో నికు నేము పెట్టి ప్రజల్లోకి తీసుకెళ్లొచ్చని కానీ మేమా రూట్లో పొదలుచుకోలేదని డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ చెప్పారు. మా పార్టీ బిసిలకు అన్యాయం చేసిందని మాట్లాడుతున్న బోగ శ్రావణి కి రాజకీయ భిక్ష పెట్టింది బీఆర్ఎస్ అని మరిచిపోరాదన్నారు. వాస్తవానికి బిజెపి పార్టీ బిసి లకు చేసిమెదేమిటో చెప్పాలని చంద్రశేఖర్ గౌడ్ ప్రశ్నించారు. దేశ ప్రధాని మోడీ బిసి అయి కూడా బిసి కుల గణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి వర్గంలో బిసి మంత్రిత్ర శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదో చెప్పాలని ప్రశ్నించారు. శ్రావనికి బీసీలపై ప్రేమ ఉంటే కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని బిసిల సమస్యలపై నిలదీయాలని డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమ పతకాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వమే పేర్లు మార్చి అమలుచేస్తోందన్నారు. ఇంతకీ బిజెపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పతకాలను ఎందుకు అమలుచేయడం లేదని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఇప్పుడే అడుగుపెట్టిన బోగ శ్రావణి స్థానిక రాజకీయాన్ని వ్యక్తిగత దూషణలతో కలుషితం చేయడం మానుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ ఎస్ నాయకులు బాల ముకుందం, బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్ష, కార్యదర్శులు కచ్చు లత, శ్రీమంజరి, అర్బన్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గంగాధర్, గుల్లపేట, జాభితాపూర్, వంజరిపల్లి, గొల్లపల్లి సర్పంచులు తిరుపతి, సతీష్, గంగారాం, ప్రకాష్ తోపాటు పోరుండ్ల ఎంపిటిసి తిరుపతి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై శ్రావణి చేసిన ఆరోపణలను ఖండించారు.



## పశుమిత్రులకి కనీస వేతనం ఇవ్వాలి

కరీంనగర్, జూన్ 30( వాయిస్ టుడే): జిల్లా కేంద్రములో పశుమిత్రలకి కనీస వేతనం నిర్ణయం చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ పశుమిత్రల వెట్టిచాకిరి రద్దు చేసి,కనీస వేతనం జీఓ.ప్రకారం 60 ప్రకారం రూ.15600/- ఇవ్వాలని,సెర్ప్ డిపార్ట్మెంట్ కార్మికులుగా గుర్తించాలని డిమాండ్స్ పోరాటం ద్వారానే సాధ్యం అవుతాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2500 మంది ఆడపడుచులు గత 8 సంవత్సరాలుగా మూగజీవాలకు ఉచితంగా పశుమిత్ర కార్మికులు వైద్య సేవలు అందిస్తున్నారు. వీరికి 8 సంవత్సరాలుగా ఒక రూపాయి ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వేట్టి చాకిరీ చేయించుకుంటున్నది. చాలామంది చదువుకున్న పేద మహిళలు నైపుణ్యం గల వృత్తిని చేపట్టి ఒక రూపాయి వేతనం పొందకపోవడం చాలా దుర్మార్గం. అందుకని వీరిని సేర్ఫ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల గుర్తించాలని,కనీస వేతనం నిర్ణయం చేయాలని, గుర్తింపు కార్డులు, యూనిఫామ్స్, గ్లోజులు, మెడికల్ కిడ్స్, ప్రయాణ ఖర్చులు, కృత్రిమ గర్భాదరణ శిక్షణ అందరికీ ఇవ్వాలని, ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిక్ బైకులు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అందరికీ పనులు కల్పిస్తున్న కెసీఆర్ పశుమిత్రులకి కనీస వేతనం నిర్ణయం చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.జూలై 3నాడు నిరవధిక దీక్ష చేస్తామని తెలియజేశారు.కనీస వేతనం నిర్ణయం చేసేవరకు పోరాటం ఆపేది లేదని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభ ,నాయకులు భూమా అనూష,లక్ష్మి, స్వర్ణలత,రేణుక,లిఖిత,కల్పన, రమ, స్వప్న,పద్మ,పూజ పాల్గొన్నారు.




## రామకృష్ణ కాలనీకి వైకుంఠ రథం, ఫ్రీజర్ అందజేత

కరీంనగర్, జూన్ 30( వాయిస్ టుడే): తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామానికి సుగుర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది,సుగుర్తి జగదీశ్వరాచారి (జగన్) తాత-నానమ్మ ల జ్ఞాపకార్థం చేయించిన వైకుంఠ రథం బస్సు ను శుక్రవారం విరాళం గా సర్పంచ్ మీసాల అంజయ్య కు అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి వైకుంఠ రథం అందజేయడం హర్షణీయమన్నారు. దాంతో తోపాటు ఫ్రీజర్ కూడా అందజేశారని మృతి చెందిన వారికి నిర్వహించే అంతిమయాత్ర లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి,ఉప సర్పంచ్ ప్రణీత్ రెడ్డి,మాచెర్ల అనిల్ కుమార్,మాచెర్ల శ్రీనివాస్ గౌడ్,అలువాల అనిల్,శ్రీరామోజు శ్రీనివాస్,కర్ణకంటి వెంకటస్వామి, తెలుకుంట్ల రాము, దాసరి తిరుపతి, బోయిని చంద్రయ్య,వేల్పుల ఎల్లయ్య, అలువాల మల్లయ్య, పండుగ రాజయ్య,అట్ల అంజయ్య, దుర్సెట్టి ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన వారాల రమేష్ యాదవ్

రఘునాథపల్లి, జూన్ 30 (వాయిస్ టుడే): హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం రఘునాథపల్లి మండల అధ్యక్షులు వారాల రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని పలువురు సర్పంచులు, నాయకులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండరాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. గ్రామాలభివృద్ధికి నిధులు కేటాయించాలని వారు కోరారు ఎమ్మెల్యే కలిసిన వారిలో పొట్టిగుబ్బడి తండ గ్రామ సర్పంచ్ జేతురాం , కుసుంబాయితండా గ్రామ సర్పంచ్ రమేష్ , వేపలగడ్డ తండా గ్రామ సర్పంచ్ సాంక్రూ , మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు , ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు మూడ్ తిరుపతి, గుర్రాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ బొల్లపల్లి కృష్ణ

రఘునాథపల్లి, జూన్ 30 (వాయిస్ టుడే): రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామ రేషన్ డీలర్ ఉల్లి కుమారు తల్లి శాంతమ్మ మరణించగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ మృతురాలు శాంతమ్మ భౌతిక ఖాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బేతి జయపాల్ రెడ్డి, జఫర్ ఘడ్ మాజీ జడ్పిటిసి సదయ్య గౌడ్, ధర్మసాగర్ మండల మాజీ అధ్యక్షులు తూటి నరసింహారెడ్డి, ధర్మసాగర్ మండల సీనియర్ నాయకులు అప్పాని సంపత్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చల్లా తిరుపతి, రఘునాథపల్లి మండల సీనియర్ నాయకులు కంసాని మధుసూదన్ రెడ్డి, రఘునాథపల్లి మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కండ్లకోల కిషన్, గ్రామ యూత్ నాయకులు బండి ప్రశాంత్, , చింత దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతున్నాయి

**ఏరా బూత్ సబ్సే మజ్బూత్.. బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు పాండరి**



సంగారెడ్డి జిల్లా ఉల్కల్ మండలం గత తొమ్మిది సంవత్సరాలుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని బిజెపి పుల్కల్ మండల అధ్యక్షులు పాండరీ అన్నారు శుక్రవారం నాడు పుల్కల్ మండలంలో ప్రతి గడపగడపకు తిరుగుతూ నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులకు చూసి ప్రజలు ఎంతగానో సంతోషపడుతున్నారని ఆయన అన్నారు అంతేకాకుండా తమ ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలలో పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో తమ అధినేత పనిచేస్తున్నారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను పట్టించుకోకపోవడంతో నేరుగా కేంద్రంలో ఉన్న భాజపా పార్టీ మాత్రం పేదల పక్షాన నిలబడి వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నిరుపేదలను ఆదుకోవడంలో నరేంద్ర మోడీ చేసిన కృషి ఏ ప్రధాని చేయలేరని వారు అన్నారు ఇకముందు రాబోయే ఎన్నికల్లో ఇటు రాష్ట్రంలో అటు కేంద్రంలో మళ్లీ భాజాప ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శనివారం 1 జూలై 2023



## జనగర్జన సభ సభను జయప్రదం చేయండి

అశ్వాపురం, జులై 30 (వాయిస్ టుడే న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆదేశాల మేరకు శుక్రవారం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓరుగంటి బీక్షమయ్య మాట్లాడుతూ ఖమ్మంలో జూన్ 2 న జరుగబోయే రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్రకు సంఘీభావంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , సిఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క అదిలాబాద్ నుండి ఖమ్మం వరకు 1350 కిలో మీటర్లు పీపుల్స్ మార్చ్ పాద యాత్రగా కొనసాగి రాష్ట్ర ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ , కాంగ్రెస్ పార్టీ చేయబోయే మంచి కార్యక్రమాలను వివరిస్తూ జులై 2 న ఖమ్మం గడ్డ పై జరిగే జన గర్జన సభ లో ఏఐసిసి మాజీ అధ్యక్షులు, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ చేతుల మీదుగా బట్టి కి సన్మానం జరుగునుంది అని అన్నారు. అనంతరం పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లో వారి చేరిక కూడా ఈ వేదిక పై జరుగుతుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని జన గర్జన సభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవ రెడ్డి, కొండ బత్తుల ఉపేందర్, పాములు ఎంపిటిసి బేతం రామకృష్ణ, సర్పంచ్ బట్టా సత్యనారాయణ , మండల నాయకులు కాక రాములు, మానాది సైదులు, తూము వీర రాఘవులు, చెంచల రాము, బచ్చు వెంకట రమణ, మచ్చా నరసింహ రావు, కొమురెల్లి సంజీవ రెడ్డి, పద్దం నరసింహ రావు, చలమల కంట్లమయ్య, నల్లపాటి సత్యనారాయణ, ఎస్కే మోషిన్, బొల్లినేని సురేష్, మహిళా అధ్యక్షురాలు పొడుతురి పద్మ, చాప ముత్తయ్య, చింతా రవి, వెంకటేశ్వర్లు, ఫకీరయ్య, నరసింహ రావు, గుట్టం చెన్నయ్య, లక్ష్మణ్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక,ఆర్థిక,ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గొప్పది

### జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ దీపక్ తివారి

భువనగిరి, జూన్ 30 (వాయిస్ టుడే ప్రతినిధి) :- ప్రొఫెసర్ పి.సి. మహాలనబీస్ జయంతి పురస్కరించుకొని 17వ జాతీయ గణాంక దినోత్సవం సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ దీపక్ తివారి పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.సి.మహాలనబీస్ దేశానికి ఒనగూరే వనరుల కోసం, వాటి గణాంక వివరాల ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని జూన్ 29 న భారత ప్రభుత్వం జాతీయ గణా%శీ%కాల దినోత్సవం జరుపుకుంటున్నదని,సామాజిక, ఆర్థిక, ప్రణాళిక విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. రోజువారి జీవితంలో గణాంకాల వాడకం, విధానాలను రూపొందించడంలో గణాంకాలు ఎలా సహాయపడతాయో అన్న విషయంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని, జాతీయ గణాంకాల దినోత్సవం 2007 సంవత్సరము నుండి జరుపుకుంటున్నామని అన్నారు. గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం,ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం,విద్య,రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ,సోషల్ సెక్యూరిటీ తదితర అన్ని శాఖలకు సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గణాంక దర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022) పుస్తకాన్ని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యా నాయక్,స్టాటిస్టికల్ అధికారి రాజ్యం,ఉపగణాంక అధికారులు,మండల ప్లానింగ్, స్టాటిస్టికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రఘునందన్ రావు పిలుపు మేరకు ఉచిత లైసెన్స్ కు విశేష స్పందన

### భారీగా తరలివస్తున్న దుబ్బాక నియోజకవర్గం లోని యువతి, యువకులు,

### రెండు రోజుల్లో 1639 మంది డ్రైవింగ్ లైసెన్స్ కోసం నమోదు, జూలై 5 వరకు గడువు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 30, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని యువతి యువకులంతా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పిస్తానని రెండు రోజుల క్రితం దుబ్బాక శాసనసభ్యులు మాధవనేని రఘునందన్ రావు ప్రకటించారు. ఈ సందర్భంగా నిన్న ఈరోజు దుబ్బాక నియోజకవర్గం లోని యువతి యువకులంతా పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ అవకాశాన్ని వినియోగించుకుంటు%శీ%న్నారన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అవసరమైన పత్రాలను అందజేశారు. గురువారం శుక్రవారం నమోదైన వారి సంఖ్య 1639 ఉండడం విశ్లేషం ఈ అవకాశాన్ని జులై 5 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పత్రాలను జత చేసి క్యాంపు ఆఫీసులో ఇచ్చి వినియోగించుకోవాల్సిందిగా దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యదర్శి కరుణాకర్ యాదవ్ తెలిపారు.

# కనీస అవగాహన లేకుండా లక్ష్మణ్ అసత్య ఆరోపణలు చేస్తున్నాడు: మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఏదో రాజకీయ సింపథీ కోసం లక్ష్మణ్ ప్రయత్నిస్తున్నాడు**

**ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆధారాలు ఉంటే నిర్భ్యంతరంగా ఇవ్వొచ్చు**

**నోరు ఉంది కదా అని ఏదీ పడితే అది మాట్లాడడం సరికాదు**

**కనీస అవగాహన లేకుండా లక్ష్మణ్ అసత్య ఆరోపణలు చేస్తున్నారు**



జగిత్యాల జిల్లా బ్యూరో (జూన్ 30,23)వాయిస్ టుడే: 2018 ధర్మపురి ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని అడ్లూరి లక్ష్మణ్ ఆరోపణలు అవాస్తవం అని మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.విషయం కోర్టు పరిధిలో ఉన్నా కూడా లక్ష్మణ్ ఆరోపణలు చేస్తున్నారు.ఎలాంటి కంప్లైట్ ఇవ్వకుండానే లక్ష్మణ్ రాజకీయ దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారన్నారు. కౌంటింగ్‌లో ఏదో తేడా ఉందని లక్ష్మణ్ ఆరోపిస్తున్నారు.హై కోర్టులో విచారణ జరుగుతుండగా ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదని,ఏదో రాజకీయ సింపథీ కోసం లక్ష్మణ్ ప్రయత్నిస్తున్నాడు.ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఆధారాలు ఉంటే నిర్భ్యంతరంగా ఇవ్వొచ్చు,నోరు ఉంది కదా అని ఏదీ పడితే అది మాట్లాడడం సరికాదని,కనీస అవగాహన లేకుండా లక్ష్మణ్ అసత్య ఆరోపణలు చేస్తున్నాడు.ప్రజలను తప్పుదోవ పట్టించి రాజకీయంగా లబ్దిపొందేందుకే లక్ష్మణ్ ఆరోపణలు అని, రిటర్నింగ్ అధికారి నా గెలుపును ప్రకటించినప్పుడు సంతకం పెట్టింది నీవు కాదా అడ్లూరి లక్ష్మణ్ అంతా అబద్దాలకోరు మరొకరు ఉండరని కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి ఎన్నిక అంశం కోర్టు పరిధిలో ఉన్నది.కాంగ్రెస్ నేత అడ్లూరి లక్ష్మణ్ ఆరోపణలు అర్థ రహితం,ప్రజలను తప్పుదొవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి.ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ జరుగుతుంది.ఎన్నికల కమిషన్ ఎన్నిక ప్రక్రియ చేపట్టింది.ఎక్కడ తేడా వచ్చిందో ఆధారాలతో నిరూపించాలి.ఏవైనా అనుమానాలు ఉంటే ఎన్నికల కమిషన్, అధికారులతో తెల్చుకోవాలి.పదే పదే తనపై పొంతన లేని విమర్శలు మాను కోవాలి.నోరు ఉంది కదా అని అడ్డగోలు ఆరోపణలు చేయడం సమంజసం కాదు.ప్రస్తుతం ధర్మపురి ఎన్నిక అంశం కోర్టు పరిధిలో ఉన్నది.కోర్టు పరిధిలో అంశం గురించి ఎవరూ మాట్లాడటం సరి కాదు.ఒక మంత్రిగా ప్రభుత్వంలో కొనసాగుతూ కోర్టు అడిగిన వివరాలను తెలియ చేశాను.ఇక స్ట్రాంగ్ రూమ్ తాళలు కూడా ఎన్నికల అధికారుల పరిధిలో ఉంటుంది.ఎన్నిక జరిగిన నాటి నుంచి ఈవియం భద్రపరిచిన దగ్గర కు తాను వెళ్ళలేదు.కౌంటింగ్ కేంద్రం లోకి కూడా వెళ్ళలేదు.తాను ప్రభుత్వంలో కొనసాగుతూ రీ కౌంటింగ్ చేయమని ఎలా కోరుతాను అని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.

## సంద్యారాణి పడాలకు డాక్టరేట్



వరంగల్(వాయిస్ టుడే): కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనజ్మేంట్ పరిశోధకురాలు సంద్యారాణి పడాలకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సంద్యారాణి పడాల"పెర్ఫార్మన్స్ ఇవాళ్యూషన్ అఫ్ జనరల్ ఇన్సరున్స్ కంపెనీస్ ఇన్ ఇండియా ఏ కంపేరటివ్ స్టడీ" అనే అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం సత్యవతి పర్యవేక్షణలో పూర్తీ చేసారు.హనంకొండ కు చెందినా డాక్టర్ సంద్యారాణి పడాల వాగ్దేవి డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు.డాక్టర్ సంద్యారాణి పడాలను పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు అబినందించారు.



## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు నిరసన

వరంగల్(వాయిస్ టుడే): వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెరిగిన ధరలకు నిరసన కార్యక్రమమన్ని కొండా దంపతుల ఆదేశాల మేరకు సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ లు మాట్లాతు పెరిగిన ధరలకు నిరసనగా అధికార ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణిగుంట్ల శివ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్, కురుమిళ్ళ సంపత్, ఎండి సాజిద్, బండి సుధాకర్, వరంగల్ తూర్పు యువజనకాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎర్రం కమల్, పోలేపాక విశాల్ బాబు, అయిత అరుణ్, గొర్రె అనిల్, మంద కిరణ్, మంద పోలేపాక సృజన్, ఎర్రం అభిషేక్ ఖాన్ పెల్లి విశాల్ మామిడాల రాహుల్, అఫ్జల్, జన్నుఅరవింద్, పునగాని లోకేష్, మైదం తిరుపతి, మహిళా కాంగ్రెస్ నాయకులు గిరి గిరి పుష్ప, లత, లక్ష్మి, రజిత, తదితరులు పాల్గొన్నారు.



## రాజారమేష్ తో నియోజకవర్గ నేతల కీలక భేటీ

రామకృష్ణాపూర్ జూన్ 30 (వాయిస్ టుడే) పట్టణంలోని డాక్టర్ రాజా రమేష్ బాబు నివాసంలో శుక్రవారం నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మూడు మున్సిపాలిటీ లకు చెందిన ముఖ్య నాయకులు,యువకులు కీలక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజా రమేష్ బాబు జులై 2న ఖమ్మంలో నిర్వహించు భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా సమావేశంలో పలు విషయాలపై చర్చించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి అధికమంది పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నందున ఖమ్మం బహిరంగ సభకు నియోజకవర్గ నుండి భారీ సంఖ్యలో పాల్గొనే అంశంపై చర్చించారు.కాగా రాజా రమేష్ బాబు మాట్లాడుతూ, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో చర్చించి, కార్యచరణ తెలియజేస్తానని తెలిపారు. భారీ సంఖ్యలో ఖమ్మం వెళ్లి రావడం కంటే పార్టీలో చేరిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్య నేతల ఆధ్వర్యంలో భారీ చేరికలు నిర్వహించే అంశంపై చర్చించారు. ఏ వ్యక్తి అయినా స్వేచ్ఛగా తనకు నచ్చిన పార్టీలో చేరే స్వేచ్ఛ ఉంటుందని అటువంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని సూచించారు. చెన్నూరు గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగిరేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్దామని తీర్మానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌ని కలిసి వినతి పత్రం సమర్పించిన ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ(వాయిస్ టుడే): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ మంజూరు చేసిన అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసే విధంగా అదేవిధంగా పలు అభివృద్ధి పనులకు నిధుల మంజూరు కొరకై ఈరోజు పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ . వినతిపత్రంలో నియోజకవర్గంలోని వర్షకాలన్ని దృష్టిలో పెట్టుకొని డ్రైనేజ్ మరియు సిసి రోడ్డుల నిర్మాణం భ అదేవిధంగా సిటీ సెంటర్లో ఉన్న డంపింగ్ యార్డ్ లను సిటీ బయటకు తరలించే విధంగా కృషి చేయాలని అరవింద్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన చీఫ్ విప్ దానికి సానుకూలంగా స్పందించిన అరవింద్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మరియు మున్సిపల్ కమిషనర్ రిజ్వన్ భాషా కు పలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఆపద అంటే నేను ఉన్న అనే నాయకుడు జిల్లా నాయకులు గోనెపల్లి సంజీవరెడ్డి




దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 30, సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ చెల్లాపూర్ రెండవ వార్డులో ఇటీవల మరణించిన మద్దికుంట రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్ గోనపల్లి దేవలక్ష్మి -సంజీవరెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ ఉపాధ్యక్షులు ఉండవెల్లి ఎల్లారెడ్డి. మున్సిపల్ అధ్యక్షులు వంశీకృష్ణ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి పంతులు, గోనపల్లి సంజీవరెడ్డి గన్నె భూంరెడ్డి గారితో 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు వారు మాట్లాడుతూ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు దుబ్బాక రవి, డప్పు శ్రీను, మద్దికుంట నర్సింలు, మహేష్, కిషన్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ పై దుర్భాశలాడిన వ్యక్తి పై కేసు నమోదు

తూప్రాన్, జూన్, 30. వాయిస్ టుడే న్యూస్ : ఉన్నతమైన పదవిలో ఉండి అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ పై పరువు, ప్రతిష్టకు భంగం కలిగే విధంగా అల్లాపూర్ గ్రామానికి చెందిన స్వామి ఓ ప్రయివేట్ టివి ఛానెల్ లో జూన్ 8వ తేదీన అసభ్య పదజాలంతో దూషించడమే గాకుండా తూప్రాన్ బస్టాండ్ వద్ద కలిసి నా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతా అడగడానికి నీవు ఎవరంటూ కర్ర చేత పట్టుకొని ఒకింత దాడికి ప్రయత్నించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం స్వామి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## పదవీ విరమణ చెందిన అడె దుర్గయ్యకి మున్సిపల్ కార్మికులతో పాటు నాయకులు ఘనంగా సన్మానం

కరీంనగర్ జూన్ 30(వాయిస్ టుడే )నగర పాలక సంస్థలో గత 30 సంవత్సరాలు మున్సిపల్ కార్మిక వృత్తిలో పనిచేసిన కార్మికుడు అడె దుర్గయ్య గారు ప్రస్తుతం 51 వ డివిజన్ లో మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ డివిజన్ లో ఈరోజు పదవీ విరమణ చెందిన అడె దుర్గయ్య గారికి మున్సిపల్ కార్మికులతో పాటు నాయకులు ఘనంగా సన్మానం చేసి అనంతరం వారందరికీ భోజనాలు ఎర్పాటు చేసి వారితో పాటే భోజనాలు చేసి సర్దార్ రవీందర్ సింగ్ తన సొంత కారులో దుర్గయ్యను మరియు వారి కుటుంబ సభ్యులను మర్యాదగా వాళ్ళింటికి సాగనంపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాదవేణి శ్రీనివాస్, సోహన్ సింగ్, గుంజపడుగు హరిప్రసాద్, డివిజన్ నాయకులు కన్న కృష్ణ, కెమసారం తిరుపతి, శ్రీరాముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు